జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక :167 | పేజీలు 8 | వెల : 5 | మార్చి 02 ఆదివారం 2025




# రాష్ట్రం నెత్తిన పదిలక్షల కోట్ల అప్పు

**రాష్ట్రాన్ని గత ఐదేళ్లలో వైకాపా నేతలు లూటీ**

**అభివృద్ధితో పాటు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాం**

**సంపద సృష్టిపై ప్రత్యేక దృష్టి పెట్టాం**

**జిడి నెల్లూరులో సిఎం చంద్రబాబు నాయుడు**



చిత్తూరు: రాష్ట్రంపై రూ.10 లక్షల కోట్ల అప్పు ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. అడవి పందులు పొలాల్లో పడి ధ్వంసం చేసినట్లు రాష్ట్రాన్ని గత ఐదేళ్లలో వైకాపా నేతలు లూటీ చేశారు. గడిచిన ఐదేళ్లు ప్రజలు అనేక బాధలు పడ్డారు.. మా ప్రభుత్వం అప్పు కోసం ప్రయత్నిస్తే.. ఏపీకి రుణాలు ఇచ్చే పరిస్థితి లేదంటున్నారని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని సీఎం చంద్రబాబు మండిపడ్డారు. మేము ఆర్థిక క్రమ శిక్షణ పాటిస్తున్నాం.. ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటున్నాం.. ఒకటో తేదీనే పెన్షన్లు ఇస్తున్నాం.. ఈ ఏడాది రూ. 3 లక్షల కోట్ల బ్జడెట్ ప్రవేశ పెట్టామని తెలిపారు. ఒక వైపు అప్పులకు వడ్డీ కడుతూనే.. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కొనసాగించా ల్సిన అవసరం ఉందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా జీడి నెల్లూరు బీసీ కాలనీలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాల్గొన్నారు. స్వయంగా పెన్షన్లను పంపిణీ చేశారు. దీనిలో భాగంగా కల్లు గీత కార్మికునికి ముఖ్యమంత్రి చంద్రబాబు పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా ఇంత పెద్ద ఎత్తున పెన్షన్లు ఇవ్వడం లేదు. గత ప్రభుత్వం పెన్షన్లను రూ. 3 వేలు చేసింది.. మేము వచ్చి రాగానే పింఛన్లను రూ. 4 వేలకు పెంచామని సీఎం అన్నారు.లబ్ధిదారుల ఇళ్లకు నేరుగా వెళ్లి వారి సమస్యలు తెలుసుకున్నా నన్నారు. గత ఐదేళ్లలో లేని సంతోషం ప్రజల్లో కనపడుతోంది. నెలకు 8 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నాం. తలసేమియా, డయాలసిస్ రోగులకు నెలకు 10 వేలు ఇస్తున్నాం. నెలకు 2800 కోట్లు, ఏడాదికి 33 వేల కోట్లు ఇస్తున్నాం. జీడీ నెల్లూరులో తల్లిదండ్రులు వదిలేసి వెళ్లిన ఇద్దరు ఆడ పిల్లలను ఆదుకొనేందుకు చర్యలు తీసుకున్నాము. పిల్లల అమ్మమ్మకు ఇళ్ల స్థలం ఇచ్చి ఇల్లు కట్టించి ఇవ్వాలని ఆదేశించానని అన్నారు. చిన్న పిల్లల పేరుతో 2 లక్ష ల ఫిక్స్ డిపాడిజిట్ చేస్తామని చెప్పారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వాన్ని మీ అర చేతిలోకి తెచ్చాంమని సీఎం అన్నారు. 9371 కోట్లు ఖర్చుపెట్టి కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు పంపాం. నాలుగు నెలల్లో 20 వేల కిలోమీటర్ల రోడ్డు మరమ్మతులు చేశామని వెల్లడించారు. ఎనిమిది నెలల్లో ఉద్యోగుల రూ. 24 వేల కోట్ల బకాయిలు తీర్చామన్నారు. అమరావతిని మళ్లీ పట్టాలెక్కించాం. పోలవరం నిర్మాణాలను వేగవంతం చేశాం. రైతులకు రాయితీతో సౌర విద్యుత్ ఉత్పత్తి కి అవకాశం కల్పిస్తాం.

# కడుపు నొప్పి పేరుతో పోసాని డ్రామా: సిఐ



రాజంపేట: కడుపు నొప్పి పేరుతో పోసాని డ్రామా ఆడారని రైల్వేకోడూరు సిఐ తెలిపారు. అన్నమయ్య జిల్లా రాజంపేట సబ్‌జైలులో ఉన్న సినీనటుడు పోసాని కృష్ణము రళి స్వల్ప అస్వస్థతకు గుర య్యారని, ఆయనను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. అయితే దీనిపై రైల్వే కోడూరు రూరల్ సీఐ వెంకటేశ్వర్లు మీడియాతో మాట్లాడారు. కడుపు నొప్పి అని పోసాని డ్రామా ఆడారని సీఐ తెలిపారు. 'పోసాని అడిగిన అన్ని పరీక్షలు చేయించాం. తనకు ఎలాంటి అనారోగ్య సమస్యలు లేవని రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రి, కడప రిమ్స్ వైద్యులు ధ్రువీకరించారు'.. అని సీఐ చెప్పారు. అందుకే పోసానిని తిరిగి రాజంపేట సబ్‌జైలుకు తరలించినట్లు వెల్లడించారు.



ఉదయం

# రేంవత్ రెడ్డివి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు

**హైదరాబాద్:** ఇచ్చిన హామీలు అమలు చేయలేక చతికిల పడ్డ సిఎం రేవంత్ రెడ్డి తనపై పడి ఏడుస్తున్నాడని, వ్యక్తిగతంగా విమర్శలు చేస్తున్నారని, అబద్దాలు చెప్పినంత మాత్రాన రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత తగ్గదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గత వారం రోజులుగా సీఎం రేవంత్ రెడ్డి బీజేపీపై.. వ్యక్తిగతంగా తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. వాస్తవాలకు విరుద్ధంగా బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారు.. అవగాహన, అనుభవ రాహిత్యంతో, అసహంతో మాట్లాడుతు న్నారని ఆరోపించారు. తాను కేంద్ర మంత్రిగా చేసిన పనులు ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియ చేస్తున్నానని.. కేంద్ర పథకాల్ని తెలంగాణలో అమలు చేస్తున్నామని తెలిపారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'రాష్ట్రాలకు కేంద్రం నిధులు ఇవ్వడంలో ఒక విధానం ఉంటుంది. తెలంగాణలో కేంద్రం చేపట్టిన రూ.10లక్షల కోట్ల విలువైన పనులను ఇప్పటికే వివరించాం. నేను ఇతర కేంద్ర మంత్రులను బెదిరించానని దిగజారుడు మాటలు మాట్లాడారు. కేంద్ర పథకాలను సమర్థంగా అమలు చేయాలని సీఎంలకు ఎన్నో లేఖలు రాశాను. సీఎంలతో సంబంధం లేకుండా రాష్ట్ర అభివృద్ధిని కోరుకునే వ్యక్తిని. దేశంలో నిర్మించే 7 టెక్స్‌టైల్ పార్కుల్లో ఒకటి తెలంగాణకు తెచ్చాను. రాష్ట్రానికి ఆర్ఆర్ఆర్‌ను కేంద్రం మంజూరు చేసింది. ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన

బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉంది. వాటిని



పక్కన పెట్టి భాజపాపై ఆరోపణలు చేస్తున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారం లేక పోవడంతో కొన్ని అమలు చేయలేక పోయామని పేర్కొన్నారు. 14 నెలల్లో ఇచ్చిన హామీలు అమలు చేయలేక తన మీద దాడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు, ఆయన పైన అసంతృప్తి.. ఆయన మాటల్లో స్పష్టంగా కనిపిస్తుందని కిషన్ రెడ్డి తెలిపారు. బీజేపీని బ్లాక్ మెయిల్ చేసినంత మాత్రాన రేవంత్ రెడ్డి మీద వ్యతిరేకత పోదని కిషన్ రెడ్డి ఆరోపించారు. రేవంత్ రెడ్డి మాట తెలంగాణ ప్రజకు నమ్మే పరిస్థితి లేదు.. తాను అంకిత భావంతో పని చేస్తున్నానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారం కోసం కేసీఆర్‌కు 40 ఉత్తరాలు రాశానని.. రేవంత్ రెడ్డికి కూడా ఉత్తరాలు రాశానని అన్నారు. తెలంగాణ రేవంత్ రెడ్డి సొంత జాగీరా.. రేవంత్ రెడ్డి మీద కోపంతో తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటామా.. అని అన్నారు. విలువలకు కట్టుబడి పని చేస్తానని.. చిన్నప్పటి నుండి సిద్దాంతం కోసం పని చేశా.. నీ తాటాకు చప్పుళ్ళకు భయపడనని రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సూచించారు. ఇచ్చిన హామీలు అమలు చేయక తమ మీద దాడి చేస్తున్నారని మండిపడ్డారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు, మహిళకు 2,500 ఇవ్వలేదు? రైతు భరోసా లేదని పేర్కొన్నారు. లక్ష 66 వేల కోట్లకు పైగా నిధులు మంజూరు చేయాలని రేవంత్ రెడ్డి తనకు రాసిన ఉత్తరంలో పేర్కొన్నారని కిషన్ రెడ్డి తెలిపారు. తమను అడుగుతున్న ప్రాజెక్టుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఎంత బ్జడెట్ కేటాయింపు చేసింది..సీనియర్ అధికారులు నవ్వు కుంటున్నారని అన్నారు. ఇంత టైమ్‌లో కేంద్ర ప్రభుత్వం ఇన్ని నిధులు ఏ రాష్ట్రానికి కూడా ఇవ్వలేదని అన్నారు. రెండున్నర నెలలలో ప్రాజెక్టులు అన్నీ మంజూరు అవుతాయా అని ప్రశ్నించారు. రీజినల్ రింగ్ రోడ్డు కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్ట్? భూ సేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వానికి లేఖలు రాశామని కిషన్ రెడ్డి తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు కోసం రాష్ట్ర ప్రభుత్వం కేవలం వంద కోట్ల రివాల్వింగ్ ఫండ్ పెట్టిందని పేర్కొన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడే మెట్రో రెండో దశ సంబంధించిన కేంద్రానికి పంపించారు.. రేవంత్ రెడ్డి మెట్రోను ఆపాలని కేంద్రానికి లేఖ రాశారు.. మార్పులు చేసి పంపిస్తామని చెప్పారన్నారు. మరోవైపు.. హైదరాబాద్ మెట్రో ఫేజ్-2ను కేంద్ర ప్రభుత్వం ఆలస్యం చేయదని కిషన్ రెడ్డి చెప్పారు. రేవంత్ మొఖం చూసో, నేను వద్దంటున్న మెట్రో ఆగదన్నారు. మరోవైపు.. ఏపీలో బీజేపీ సొంతంగా అధికారంలోకి వచ్చిన రోజు మతపరమైన రిజర్వేషన్లను ఎత్తి వేస్తుందని తెలిపారు. ముస్లింలు.. బీసీల రిజర్వేషన్లను తన్నుకు పోతామంటే ఎలా ఊరుకుంటామని అన్నారు. ముస్లిం రిజర్వేషన్‌లను హైకోర్టు కొట్టివేసిందని పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. త్రిభాష సూత్రంను తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం

## మహిళా దినోత్సవం రోజున కొత్త పథకాలకు శ్రీకారం

హైదరాబాద్: మహిళా దినోత్సవం రోజున కొత్త పథకాలకు శ్రీకారం చుట్టనున్నట్లు మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో సుమారు లక్ష

మంది మహిళలతో సభ నిర్వహిస్తామన్నారు. ఈ సభలో ఇందిరా మహిళా శక్తి పాలసీని సీఎం రేవంత్‌రెడ్డి విడుదల చేస్తారని చెప్పారు. నారాయణపేట జిల్లా మాదిరిగా మిగతా 31జిల్లాల్లోనూ పూర్తిగా మహిళలే పెట్రోలు బంకులు నిర్వహించేలా చమురు సంస్థలతో ఆ రోజున ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటుందని సీతక్క చెప్పారు. మహిళా దినోత్సవం నిర్వహణపై అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సంఘాల కోసం 32 జిల్లాల్లో 64 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ఎ÷-లాంట్లను సీఎం వర్చువల్ గా ప్రారంభిస్తారన్నారు. వడ్డీలేని రుణాల చెక్కులను సీఎం పంపిణీ చేస్తారని తెలిపారు. ఏడాది కాలంలో ప్రమాదవశాత్తూ మరణించిన 400 మంది మహిళలకు రూ.40 కోట్ల బీమా చెక్కులను సీఎం రేవంత్ ఇవ్వనున్నట్లు సీతక్క వివరించారు. పట్టణాల్లో మహిళా సంఘాలను బలోపేతానికి సీఎం కీలక ప్రకటన చేసే అవకాశం ఉందని.. సెర్ప్, మెప్మాలను ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు మంత్రి చెప్పారు.

## త్వరలో ఉప ఎన్నికలు తప్పవు



**హైదరాబాద్:** త్వరలో ఉప ఎన్నికలు వస్తాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోమారు అన్నారు. కాంగ్రెస్ మీటింగ్ లో మూడు ఆణిముత్యాల మాటలు చెప్పారు.. మంచి మైక్‌లో చెప్పాలి చెడు చెవిలో చెప్పాలి అన్నారు.. మంచి చెప్పడానికి నువ్వు చేసిన ఒక్క మంచి పని లేదని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి చేసిన చెడు చెబితే.. చెవిలో రక్తాలు కారుతాయని అన్నారు.

తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో పలువురు కార్యకర్తలు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. కార్తీక్ రెడ్డి అసెంబ్లీకి ఎమ్మెల్యేగా వస్తారని తెలిపారు. కేసీఆర్ దళం గులాబీ వనంలోకి వస్తున్న అందరికీ స్వాగతం అని పేర్కొన్నారు. కొత్తగా వచ్చిన ఇంచార్జి మీనాక్షి తన బ్యాగ్ మోయొద్దు అని చెప్పింది.. నీ పక్కన కూర్చున్న రేవంత్ రెడ్డినే బ్యాగ్‌లు మోసి పైకి వచ్చాడని కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు

చేశారు. ఎక్కడ చూసినా రేవంత్ రెడ్డిని బండ బూతులు తిడుతున్నారు.. రైతు బంధు ఎవరికీ పడడం లేదు అని తిడుతున్నారని అన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు టింగ్ టింగ్ మని పడేవి అని చెబుతున్నారు.. అందుకే రేవంత్ రెడ్డికి టింగ్ టింగ్ అనే పదం పడదని విమర్శించారు. అందుకే టకీ టకీ మని రైతు భరోసా పడుతుంది అంటున్నాడు.. ఎక్కడ చూసినా రైతు భరోసా పడట్లేదని కేటీఆర్ పేర్కొన్నారు. ఫాం హౌస్‌లు ఎవరికీ లేవు లోకం మీద.. నాకు ఒక్కడికే ఉన్నట్లు చెబుతున్నారు.. జెన్వాడలో ఉన్న తన కోసమే హైడ్రా ఏర్పాటు చేశారని కేటీఆర్ ఆరోపించారు. మరోవైపు.. ఎస్ఎల్‌బీసీ ప్రమాదానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనని కేటీఆర్ మండిపడ్డారు. వేగంగా కమిషన్ల కోసం పనులు స్టార్ట్ చేశారు.. ఎస్ఎల్‌బీసీ వద్ద ఒక మంత్రి చేపలు తిందాం అంటాడు.. ఇంకో మంత్రి నీళ్లు వాటర్ కలవడం వల్ల జరిగింది అంటున్నాడు.. ఇలాంటి మంత్రులు ఉన్నారని దుయ్యబట్టారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాదానికి కారణం కేసీఆర్ అని అంటున్నారు.. అధికారం కోల్పోయి ఇన్ని నెలలు అయినా కేసీఆర్ అనే అంటున్నారని పేర్కొన్నారు. వచ్చే పంచాయతీ ఎన్నికలు అయినా.. పార్లమెంట్ ఎన్నికలు అయినా గులాబీ జెండానే ఎగురుతుందని తెలిపారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ వాళ్లు వచ్చి మాయమాటలు చెబుతారు.. ఇంకోసారి అసలు మోసపోవద్దని కేటీఆర్ పేర్కొన్నారు.

## మణిపూర్‌లో దారికొస్తున్న పరిస్థితులు

న్యూఢిల్లీ:గత రెండేళ్లుగా జాతుల మధ్య వైరంతో అల్లకల్లోలంగా మారిన మణిపూర్‌లో

సాధారణ పరిస్థితులు నెలకొనేలా కేంద్రం కృషి చేస్తోంది. ఇప్పుడు అక్కడ రాష్ట్రపతి పాలన కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్రంలోని భద్రతా పరిస్థితులపై ఉన్నత స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించి..కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా మార్చి 8నుంచి రాష్ట్రంలోని అన్ని మార్గాల్లో ప్రజల రాకపోకలు స్వేచ్ఛాయుతంగా సాగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అడ్డంకులు సృష్టించేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. హింసతో రగిలిపోతున్న ఈశాన్య రాష్ట్రంలో సాధారణ స్థితిని పునరుద్ధరించడంపై అమిత్ షా అధికారులతో చర్చలు జరిపినట్లు సమాచారం. దిల్లీలో నిర్వహించిన ఈ సమావేశంలో మణిపుర్ గవర్నర్ అజయ్ కుమార్ భల్లా, ప్రభుత్వ ఉన్నతాధికారులు, ఆర్మీ, పారామిలటరీ అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించిన తర్వాత అక్కడి పరిస్థితులపై సమీక్ష సమావేశం నిర్వహించడం ఇదే మొదటిసారి. దాదాపు రెండేళ్లుగా జాతుల మధ్య వైరంతో రగులుతున్న మణిపుర్‌లో కల్లోల పరిస్థితుల నేపథ్యంలో ఇటీవల సీఎం బీరెన్ సింగ్ రాజీనామా చేసిన విషయం తెలిసిందే. దీంతో అక్కడ రాష్ట్రపతి పాలన విధించిన కేంద్ర ప్రభుత్వం అధికారాలన్నింటినీ అక్కడి గవర్నర్‌కు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో తమ వద్ద ఉన్న అక్రమ ఆయుధాలు, పేలుడు పదార్థాలను ఏడు రోజుల్లోగా అప్పగించాలని రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు గవర్నర్ అజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఏడు రోజులలో దాదాపు 300 ఆయుధాలను ప్రజలు ప్రభుత్వానికి అప్పగించినట్లు సమాచారం.



## నేరం జరిగిన వందరోజుల్లోనే శిక్ష అమలు

అనంతపురం: నేరం జరిగిన వంద రోజుల్లో శిక్ష అమలు చేయడమే లక్ష్యం అని హోం మంత్రి వంగలపూడి అనిత చెప్పారు. శనివారం అనంతపురంలో జరిగిన ఎస్సైల పాసింగ్ అవుట్ పరేడ్‌కు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సివిల్ ఇండోర్, అవుట్ డోర్ విభాగాల శిక్షణలో అత్యుత్తమ ప్రదర్శన కనబరచిన ఎస్సైలను మెడల్, సర్టిఫికెట్, చీఫ్ మినిస్టర్ పిస్టల్ తో మంత్రి అనిత సత్కరించారు. సివిల్ విభాగం ఫైరింగ్ లో ప్రతిభ చాటిన ఎస్సైలను సత్కరించారు. సివిల్ విభాగంలో ప్రతిభ చాటిన విజేతలకు ట్రోఫీ అందజేశారు. ఏపీఎస్పీ విభాగాల్లోని ఇండోర్, అవుట్ డోర్,ఆల్ రౌండ్ ప్రతిభ కనబరచిన ఎస్సైలను అభినందించారు. ప్రజలు, పోలీసుల భాగస్వామ్యంతో లక్ష్యాన్ని సాధిస్తామన్నారు. ప్రజల భద్రత విషయంలో పోలీసుల పాత్ర వెలకట్టలేనిదని చెప్పారు. 394 మంది ఎస్సైలు శిక్షణ పూర్తి చేసుకోవడం హోంశాఖకు అదనపు బలం అని ఆమె సంతోషాన్ని వ్యక్తం చేశారు. శిక్షణలో పాల్గొని కష్టాలను లెక్కచేయకుండా అత్యుత్తమ ప్రతిభ చాటిన అందరికీ అభినందనలు తెలిపారు. ' మీ కుటుంబ సభ్యురాలిగా మీరు సాధించిన విజయంపట్ల గర్విస్తున్నా ' అని చెప్పారు. పోలీస్ శాఖలో ప్రజలకు సేవ చేస్తున్న ప్రతి పోలీస్ తన తోబుట్టువుతో సమానం అని అన్నారు. ఆర్మీ, పోలీస్ విభాగాలకు పంపే కుటుంబాల త్యాగం అనిర్వచనీయమని తెలిపారు. ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణే ధ్యేయంగా అహర్నిశలు శ్రమించే పోలీసులందరికీ మంత్రి అభినందనలు తెలిపారు. ఖాకీ చొక్కా వేసుకోవడం గర్వంతో పాటు బాధ్యత అని చెప్పారు. ప్రజలకు కష్టమొస్తే దేవుడి తర్వాత పోలీసుల దగ్గరకు వస్తారని తెలిపారు. టెక్నాలజీని అందిపుచ్చుకుని సైబర్ నేరాలను అరికట్టాలని సూచించారు. శిక్షణ పూర్తి చేసుకున్నవారిలో 97మంది మహిళా ఎస్సైలు ఉండడం పట్ల గర్వపడుతున్నా నని అన్నారు. చిన్నారులు, మహిళలపై అఘాయిత్యాల విషయంలో కఠినంగా వ్యవహరించాలని చెప్పారు. దాడి, వేధింపులు జరిగిన వంద రోజుల్లో శిక్షపడే వ్యవస్థను తీసుకువస్తామని వెల్లడించారు. గంజాయి, డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ ను నెలకొల్పుతామని మంత్రి అనిత అన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చిన 9 నెలల్లో లక్ష కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నామని ప్రకటించారు. ఏఓబీ సరిహద్దుల్లోని వేల ఎకరాల గంజాయి సాగును ప్రక్షాళన చేశామన్నారు. పోలీసుల సంక్షేమంపై ప్రత్యేకంగా ప్రభుత్వం శ్రద్ధ పెడుతుందన్నారు. లక్ష సీసీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నామని వెల్లడించారు. ప్రతి పోలీస్ స్టేషన్ కి 2 డ్రోన్లు అందుబాటులో ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీస్ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

### పార్టీ నియమాలు పాటించనందుకు మల్లన్న సస్పెండ్ చేసిన కాంగ్రెస్ పార్టీ

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించినందుకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేశారు. ఈమేరకు ఆ పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి ఆదేశాలు జారీ చేశారు. పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా ప్రవర్తించడమే కాకుండా బీసీ కులగణన ప్రతులు చించడంపై ఆ పార్టీ అధిష్టానం సీరియస్ అయింది. దీనిపై వివరణ ఇవ్వాలంటూ మల్లన్నకు ఫిబ్రవరి 5న షోకాజ్ నోటీస్ జారీ చేశారు. 12వ తేదీలోపు వివరణ ఇవ్వాలని కోరినా.. మల్లన్న నుంచి ఎలాంటి స్పందనా రాలేదు. పార్టీ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించినందుకు మల్లన్నను సస్పెండ్ చేస్తున్నట్లు చిన్నారెడ్డి తెలిపారు. టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ లైన్ దాటితే ఊరుకునేది లేదన్నారు. మల్లన్నను ఎన్నో సార్లు హెచ్చరించినా మార్పు రాలేదన్నారు. బీసీ కులగణన ప్రతులు చించడంపై ఏఐసీసీ సీరియస్ అయిందన్నారు. మల్లన్న చేసిన వాఖ్యలు చాల తప్పు అని ఆయన పేర్కొన్నారు.

ఏఐసీసీ నిర్ణయం మేరకే తీన్మార్ మల్లన్న సస్పెండ్ : టీ పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్

కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సస్పెన్షన్‌పై టీ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. తీన్మార్ మల్లన్న విషయంలో ఏఐసీసీ నిర్ణయం తీసుకుందన్నారు. రాహుల్ గాంధీ ఆదేశాలతోనే తీన్మార్ మల్లన్నను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు. పార్టీ కార్యకలాపాలకు వ్యతిరేకంగా వ్యవహరించేవారికి ఇది ఒక హెచ్చరిక అని ఆయన తెలిపారు. భవిష్యత్‌లో ఎవరైనా పార్టీ లైన్ దాటితే చర్యలు తప్పవని మహేశ్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై ఆ పార్టీ వేటు వేసిన సంగతి తెలిసిందే. తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణా కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది. ఫిబ్రవరి 5న తీన్మార్ మల్లన్నకు కమిటీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. పార్టీ వ్యతిరేక చర్యలపై మల్లన్నను కమిటీ వివరణ కోరింది. ఫిబ్రవరి 12వ తేదీలోపు వివరణ ఇవ్వాలని మల్లన్నకు కమిటీ గడువు ఇచ్చింది. వివరణ ఇవ్వకపోవడంతో తీన్మార్ మల్లన్నపై కాంగ్రెస్ పార్టీ వేటు వేసింది.

## రిజర్వేషన్ ఎక్కువగా మాలలే అనుభవించారు : మందకృష్ణమాదిగ

హైదరాబాద్: ఇప్పటి వరకు జనాభా ప్రతిపాదన కాకుండా ఎస్సీల్లో మాలలే ఎక్కువ రిజర్వేషన్ ఫలాలు అనుభవించారని ఎమ్మార్పీఎస్ అధినేత, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆరోపించారు. ఎస్సీ రిజర్వేషన్ల సమాన కంపెనీ కోసం తాము వర్గీకరణ ఉద్యమం చేపడితే మాలలు అడ్డుకున్నారని విమర్శించారు. జస్టిస్ షమీ అక్తర్ నివేదిక శాస్త్రీయంగా లేదని గ్రూపుల్లో కులాల చేర్పు సరిగ్గా లేదని, దీనిని సవరించాలన్నారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ ఎస్సీలలోని నేతకాని, మహార్, ఓలియ దాసరి, మాల దాసరి, మిత్ అయ్యల్‌వార్, డోర్, మంగ్, మాంగ్ గరోడి తదితర కులా లను ప్రత్యేక గ్రూపులో కాకుండా గ్రూపు-3లో చేర్చారని, మాలల ఒత్తిడి వల్లనే ఇది జరిగిందని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణలో అన్ని కులాలకు న్యాయం జరగాలన్నదే తన లక్ష్యమన్నారు. ఎస్సీలలోని అన్ని కులాలకు తహసీల్దార్ ద్వారా కుల ధ్రువీకరణ పత్రా లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాజీ ఎంపీ వెంకటేష్ మెహతా మాట్లాడుతూ నేతకాని కులస్థులను ప్రత్యేక గ్రూపులో చేర్చాలని, మాలలతో కలిసి ఉండమని అన్నారు. కార్యక్రమంలో వివిధ సంఘాలకు చెందిన నేతలు బి.దీపక్‌కుమార్, పృథ్వీరాజ్‌యాదవ్, దుర్గం రాజేష్, రాంబాబు, బాలాజీ, చంద్రశేఖర్, సోమయ్య, కిష్టయ్య, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## అశాస్త్రీయ విభజన....కేంద్రం చోద్యం !

ఉమ్మడి ఎపి విభజన వల్ల రెండు కుటుంబాలు బాగుపడ్డాయి. దాదాపు ఓ పదిహేను లక్షల కోట్ల అప్పులు రెండు రాష్ట్రాల నెత్తిన పడ్డాయి. బాగుపడ్డది మాత్రం కెసిఆర్ కుటుంబం, జగన్ కుటుంబం మాత్రమే. విభజన సమయంలో కాంగ్రెస్ పార్టీ అనుసరించిన దుందుడుకు చర్యల కారణంగా అనేకానేక సమస్యలు ఏర్పడ్డాయి. పదేళ్లు దాటినా సమస్యలు కొలిక్కి రావడం లేదు. విభజన సమయంలో శాస్త్రీయత లోపించింది. ఆస్తులు, అప్పులు ఎలా పంచుకోవాలన్నదానిపైనా స్పష్టత లేకుండా చేశారు. తాంబూలాలు ఇచ్చాం తన్నుకు చావండి అన్న చందాన విభజన చేసి వదిలి పెట్టారు. ఈ పదేళ్లలో పాలకులు ఇష్టం వచ్చినట్లుగా అప్పులు చేసినా, కేంద్రం దృష్టి పెట్టలేదు. పట్టించుకోలేదు. నిలదీయలేదు. అప్పులు చేసారని పెదవి విరిచారు. అనుమతించిన ఢిల్లీ పెద్దలే ఇప్పుడు చోద్యం చూస్తున్నారు. తరవాత అధికారంలోకి వచ్చిన మోడీ నేతృత్వంలోని బిజెపి కూడా చిత్తశుద్ధితో పనిచేయడం లేదు. సమస్యలు ముదురుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. విభజన చట్టం ప్రకారం.. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ నేతృత్వంలో.. ఒక స్వతంత్ర వ్యవస్థను ఏర్పాటు చేసి..దానికి కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు అని పేరు పెట్టి.. మార్గదర్శకాలు జారీచేసినా.. ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా సాగదీస్తున్నారు. దీంతో.. ఏయేటికాయేడు కృష్ణానదీ జలాల పంపకం సంక్లిష్టంగానే మారుతూనే ఉంది. దశాబ్దం గడిచినా.. ముఖ్యమంత్రులు మారినా చిక్కుముళ్లు వీడింది లేదు. తెలుగు రాష్ట్రం రెండుగా విడిపోయిందే నీళ్లు నిధులు నియామకాల పంచాయితీ మీద. ఇందులో మొదటిది నీళ్లు. విభజన జరిగితే నీటి యుద్దాలు ఖాయమని, మనతో మనమే కొట్లాడుకుంటామని అప్పట్లో వచ్చిన విమర్శలను విభజనవాదులు పట్టించు కోలేదు. సరికదా కేంద్రం చోద్యం చూస్తోంది. దీనికి గోదావరీ,కృష్ణా జలలాల వివాదమే నిదర్శనం. ఇరు రాష్ట్రాలకు ఆమోద యోగ్యంగా ఈ వివాదం పరిష్కరించడంలో కేంద్రజలశక్తి సంఘం పూర్తిగా విఫల మయ్యింది. పూతమందు లాగా అప్పటికప్పుడు ఏదో ఒక పరిష్కారం చూపి తప్పించు కుంటోంది. ఇది అన్ని రాష్ట్రాల విషయంలో అలాగే ఉంటుంది. స్పష్టమైన జలవిధానం అవలంబించడంలో మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది. ఇంకా చెప్పాలంటే జాతీయ జలవిధానం, నదుల అనుసంధానం అంశాలను పెద్దగా పట్టించుకోవడం లేదు. రెండురాష్ట్రాల మీదుగా ప్రవహిస్తున్న కృష్ణా, గోదావరి నదుల్లో నీళ్ల వాటాలు తేలక..పాలి పంచాయితీల్లాగా సాగుతున్నాయి. వివాదాల పరిష్కారం కోసం కెఆర్ఎంబీ, జీఆర్ఎంబీ పేర్లతో మేనేజ్‌మెంట్ బోర్డులు ఏర్పాటు చేసినా.. అవన్నీ ఉన్నా లేనట్టు.. ఉత్సవ విగ్రహాలుగానే మిగిలి పోతున్నాయి. ఎవరి రాష్ట్ర ప్రయోజనాలను వాళ్లు ఏకరూవు పెట్టుకుంటూ.. వాళ్ల వాళ్ల రాష్ట్రాల్లో ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నాయి. దీంతో సమస్య సజీవంగా ఉంటూ వస్తోంది. ముఖ్యంగా తెలంగాణ గడ్డమీద నీటి కటకట తీవ్రస్థాయిలో ఉంది. ఆరున్నర లక్షల ఎకరాల్లో రైతులు పంటలు వేసుకున్నారు. సాగర్ ఎడమకాల్వకు ఇంకా నాలుగు తడులు కావాలి. హైదరాబాద్ సహా అనేక జిల్లాల్లో తాగునీటి అవసరాలు తీరనేలేదు. దీంతో సహజంగానే కృష్ణా నదీజలాల విషయంలో ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతోంది. ఇప్పుడే కాదు.. ఖరీఫ్, రబీ సీజన్లు మొదలయ్యే వేసవికాలం వస్తుందంటే చాలు ఏటా ఇవే ఒత్తిళ్లు ఉంటున్నాయి.

## పదేళ్లయినా కొలిక్కిరాని పంచాయితీ

**శ్రీశైలం:** శ్రీశైలం, సాగర్ రిజర్వాయర్లపై పట్టు కోసం రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదం కొలిక్కి వచ్చేలా లేదు. ఇప్పటికీ రెండు రాష్ట్రాలు కలబడుతూనే ఉన్నాయి. 2023 డిసెంబర్ మొదటి వారంలో సాగర్ డ్యామ్‌పై ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. దీంతో ఇరు రాష్ట్రాల పోలీసుల మధ్య ఇరిగేషన్ అధికారులు బాహాబాహీని తిలకించారు. నీళ్ల వాటా విషయంలో కేసీఆర్, చంద్రబాబు, జగన్, ఇప్పుడు రేవంత్.. కృష్ణా జలాల వివాదాన్ని జఠిలం చేస్తూనే ఉన్నారు. ఎన్నికలొచ్చిన ప్రతీసారీ ఇదొక ప్రచారాస్త్రంగా కూడా మారుతోంది. నదీ జలాల వివాదాలు.. ఏ రాష్ట్రానికీ కొత్త కాదు. ఏ నదికీ లేనివీ కావు. కావేరీ, నర్మద, మహానది, పెరియార్, మహాదాయి ఇలా వివాదాల్లో చిక్కుకున్న నదుల జాబితా చాంతాడంత. ఆ జాబితాలో తెలుగు రాష్ట్రాల నీటివాటాల గొడవ చాలా ప్రత్యేకం. రెండు రాష్ట్రాలకూ జీవనాధారమైన కృష్ణ, గోదావరి జలాల వివాదం కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖకు పెద్ద సమస్యలా మారింది.

## విస్తరణలో నాకు మంత్రి పదవి ఇవ్వండి

హైదరాబాద్:విస్తరణ ఎప్పుడు జరిగినా రంగారెడ్డి జిల్లాకు అవకాశం ఇవ్వాలని ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి డిమాండ్ చేశారు. ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర జనాభాలో సగం జనాభా.. రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లోనే ఉన్నారని తెలిపారు. సగం జనాభా ఉన్న చోట ఒక్క మంత్రి కూడా లేడన్నారు. గెలిచిన వాళ్లలో తాను ఒక్కడినే ఉన్నట్లు చెప్పారు. తనకు మంత్రి వర్గంలో చోటు కల్పించాలని పేర్కొన్నారు. సామాజిక వర్గాలకు న్యాయం జరగడం లేదు అనుకుంటే.. తన స్థానంలో ఎవరిని గెలిపించమంటే వాళ్లను గెలిపిస్తానని ప్రకటించారు. గతంలో ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు కనీసం ఆరుగురు మంత్రులు ఉండేవాళ్లు అని గుర్తుచేశారు. రానున్న గ్రేటర్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని స్థానిక నేతలకు మంత్రి పదవి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

ఇక పార్టీలోకి ఎవరొచ్చినా గౌరవం ఇవ్వాలి.. కానీ పదవులు ఇవ్వొద్దు అని కోరారు. కొత్తగా చేరిన వాళ్లను మంత్రులుగా తీసుకోవద్దని తెలిపారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# ఆర్థికంగా వెనుకబడిన, పేదరికంతో సతమతమవుతున్న టైలర్ లను ప్రభుత్వం ఆదుకోవాలి

**హౌసింగ్ స్కీమ్ లో గృహాలు మంజూరు చేయాలి**
**సామాజికవేత్త ప్రభుత్వానికి విజ్ఞప్తి**



**అనకాపల్లి జిల్లా అనకాపల్లి ఉదయం న్యూస్**

నేటి సమాజంలో ట్రైలర్ ప్రాధాన్యత పూర్వ కాలంగా ఎంతో విశిష్టమైనది. అలాంటి టైలర్ వృత్తిని చేస్తూ ఆర్థికంగా సతమతమవుతున్న, పేదరికంలో ఉన్న దీన స్థితిలో ఉన్న ట్రైలర్లు (దర్జీలు) అందరిని ప్రభుత్వం ఆదుకోవాలి.దీన స్థితిలో ఉన్నవారిని మాత్రమే ప్రభుత్వం ఆదుకోవాలి.అందరిని కాదుఆర్థిక స్తోమత బాగా ఉన్నప్పటికీ ఎవరైనా మా పరిస్థితి బాగా లేదని దీన స్థితిలో ఉన్నట్లు ప్రభుత్వాన్ని మోసం చేయాలని, లబ్ది పొందాలని ప్రయత్నించే వారిపై చర్యలు తీసుకోవాలని,
టైలర్ వృత్తి కొనసాగిస్తూ నిజంగా ఇబ్బందులు ఎవరైతే పడుతున్నారో,ఎవరైతే దీన స్థితిలో,పేదరికంలో ఉండి టైలర్ వృత్తి చేస్తున్నారో అలాంటి వారందరిని, ప్రభుత్వం అదుకోవాలని, కమ్మరిల్లు, పెంకుటిల్లు లో నివాసం ఉంటున్న టైలర్ లు అందరికీ ప్రభుత్వం హౌసింగ్ స్కీమ్ లో గృహాల మంజూరు చేయాలని, గృహాలు నిర్మించాలని, ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ, అనారోగ్యంతో బాధపడుతున్న టైలర్ లకు (దర్జీలకు) ప్రభుత్వం వైద్యం అందించేందుకు ఆమోదయోగ్యంగా ఉండాలని ఆ దిశగా చర్యలు చేపట్టాలని సామాజికవేత్త బొడ్డేడ జగ్గఅప్పారావు ప్రభుత్వాన్ని కోరారు.

# 1 గంట ముందుగ సెలవు

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



కూటమి ప్రభుత్వం ప్రకటించిన పవిత్ర రంజాన్ మాసమునకు ముస్లిం సోదర సోదరీమణులకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రైవేట్ కార్యాలయాలలో 1 గంట ముందుగ సెలవు ప్రకటించారు అందుకుగాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి ఐటి, విద్యాశాఖ మినిస్టర్ నారా లోకేష్ గారికి ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారికి ముస్లిం సోదరులు సోదరీమణులు సంతోషం వ్యక్తం వ్యక్తం చేశారు టి ఎన్ టి యు సి స్టేట్ ప్రధాన కార్యదర్శి గుత్తి నరసింహులు.

# మృతురాలు కుటుంబానికి ఎన్నారై టిడిపి యువ నాయకుడు పాలకొండ రాజశేఖర్ రెడ్డి ఆర్థిక సహాయం

**బద్వేలు ఉదయం ప్రతినిధి**




బద్వేలు నియోజకవర్గం అట్లూరు మండలం కుంభగిరి పంచాయతీ లో బీసీ కాలనీ పెళ్లూరి బాలగురమ్మ మరణించిన విషయం తెలుసుకొని టిడిపి మండల సీనియర్ నాయకుడు లక్కిరెడ్డి నారాయణరెడ్డి కుటుంబానికి 10000/- రుపాయిలు ఆర్థిక సాయం చేశారు అలాగే అట్లూరు మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు ఎన్నారై పాలకొండు రాజశేఖర్ రెడ్డి మరణించిన కుటుంబానికి 5000/- రూపాయలు ఆర్థిక సాయం చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జెసిబి సుబ్బారెడ్డి కృష్ణారెడ్డి మల్లంకొండయ్య పరశురాముడు రాజా పెంచలయ్య శివయ్య కార్యకర్తలు పాల్గొన్నారు

# మేఘన్న అభయస్తం భరోసా మృతుడు కుటుంబానికి ఆర్థిక సాయం.

**ఉదయం న్యూస్ వనపర్తి**



వనపర్తి జిల్లా కేంద్రంలో 1 వ వార్డులో మరణించిన కంసలి నరేంద్ర చారికుటుంబానికి 5,000 రూపాయల ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి .వనపర్తి పట్టణంలో 1వ వార్డు చెందిన కంసలి నరేంద్ర చారి మరణించడం జరిగింది స్థానిక మాజీ కౌన్సిలర్ చుక్క రాజు పానుగంటి రంజిత్, వనపర్తి %MLA% తూడి మేఘారెడ్డి కి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది వంశముని మోహన్, నరేష్, , గణేష్ చారి, నరసింహ చారి, కిరణ్, నందిమల్ల కిషోర్, మండ్ల యాది, మండ్ల నరసింహనాయుడు,బీసీ యాదవ్, నాగులపల్లి రాము, పోలేపల్లి మోహన్ రాజ్, సుగురు భాస్కర్, మహేష్, చుక్క చింటూ,అందరు కలిసి మరణించిన కంసలి నరేంద్ర చారిమృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది.

# సౌర జ్వాలలను ఆవిష్కరించిన ఆదిత్య-ఎల్1సూర్యుడిపై లోతైన

**ఉదయం న్యూస్**



పరిశోధనల కోసం భారత అంత రిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ప్రయోగించిన ఆదిత్య-ఎల్1.. సౌర గోళానికి సంబంధించిన అద్భుత చిత్రాలను అందించింది. సూర్యుడి దిగువ పొరల్లో ఉత్ప న్నమైన ఒక సౌర జ్వాలను క్లిక్ మనిపించింది. సూర్యుడిలో సంభవించే విస్ఫో టక చర్యల గురించి ఇది లోతైన అంశాలను వెలుగులోకి తెచ్చిందని శాస్త్రవేత్తలు తెలిపారు. సౌర జ్వాలలనేవి భానుడిలో భారీ విస్ఫో టాలు. వీటి ద్వారా శక్తి, కాంతి, అత్యంత వేగ వంతమైన రేణువులు రోదసిలోకి దూసుకొ స్తాయి. తద్వారా అంతరిక్ష వాతావరణంపై ప్రభావం చూపుతాయి. పుడమిపై రేడియోకమ్యూనికేషన్లు, కక్ష్యలో ఉప గ్రహ కార్యకలాపాలకు అవ రోధం కలిగిస్తాయి. సౌర జ్వాలలు.. సూర్యుడిపై దేదీప్య మానంగా కనిపిస్తుంటాయి. ఆదిత్య-ఎల్1లోని సోలార్ అల్ట్రావయలెట్ ఇమేజింగ్ టెలి స్కోపు (సూట్) అనే పరికరం ఫిబ్రవరి 22న ఈ సౌరజ్వాలను క్లిక్మనిపించి నట్లు పుణెలోని ఇంటర్-యూనివర్సిటీ సెంటర్ ఫర్ ఆస్ట్రోనమీ అండ్ ఆస్ట్రోఫిజిక్స్ (ఐయూసీ ఏఏ) పరిశోధకులు తెలిపారు. ఇది ఎక్స్ 6.3 తరగతి సౌర జ్వాల అని, అత్యంత తీవ్రమైన విస్ఫోటాల జాబితాలో ఇది చేరిందని వివరిం చారు. ఈ జ్వాలలో దేదీప్య కేంద్ర భాగాన్ని కూడా గుర్తించామన్నారు

# గ్రామీణ శ్రేయస్సుకు అధిక ప్రాధాన్యత

**రాయచోటి,మార్చి 1:(ఉదయం ప్రతినిధి)**



వ్యవసాయం మరియు గ్రామీణ శ్రేయస్సుకు కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ జి ఆంజనేయులు తెలిపారు. శనివారం రాయచోటి పట్టణంలోని ఎన్జీవో హాలులో జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో... భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి పోస్ట్ బడ్జెట్ వేబినార్ వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఇందులో కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలైన కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా వ్యవసాయ రుణ సదుపాయ కల్పన, నాలుగు శాతం సవరించిన వడ్డీ రాయితీ పథకం ద్వారా వ్యవసాయ రుణాలను రైతులకు అందుబాటులోకి తేవడం, రూ. రెండు లక్షల బంధన్ రహిత రుణం, వ్యవసాయం ఉద్యానవనం పశు సంవర్ధకం మత్స్య పరిశ్రమల కోసం రుణ పరిమితిని రూ.3 లక్షల నుంచి 5 లక్షలకు పెంపు, వ్యవసాయ స్వల్పకాలిక రుణం 2029-30 నాటికి రూ.20 లక్షల కోట్లకు చేరుకోవాలని లక్ష్యం తదితరాలపై గౌరవ ప్రధానమంత్రి వర్చువల్ గా కార్యక్రమంలో వివరించడం జరిగింది. అలాగే నాబార్డ్, కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ సందేశాలను రైతులకు వివరించారు. ఈ వర్చువల్ సమావేశాన్ని తెలుగులో ఎల్డీఎం రైతులకు వివరించారు.అనంతరం జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా రైతులు తక్కువ వడ్డీతో రుణాలు పొందే అవకాశం కలిగి, వ్యవసాయం అనుబంధ రంగాలలో పెట్టుబడులు పెంచుకోవడానికి సహాయపడతాయన్నారు. అంతేకాక ఎటువంటి హామీ లేకుండా రూ రెండు లక్షల వరకు పంట రుణాలు పొందడం, రాయితీ కలిగిన పంట రుణాల పరిమితిని మూడు లక్షల నుంచి 5 లక్షల రూపాయల వరకు పెంచడం జరిగిందన్నారు. పంట రుణాలు కాకుండా పాడి పరిశ్రమ, కోళ్ల పరిశ్రమ, చేపల పెంపకం లకు కిసాన్ క్రెడిట్ కార్డు ఇస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంకు చీఫ్ మేనేజర్ కే సతీష్ బాబు, అసిస్టెంట్ ఎల్డిఎం వన్నూరు భాష, నాబార్డు, ఆర్బిఐ ప్రతినిధులు, రైతులు, ఎన్జీవో సంఘాలు తదితరులు పాల్గొన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూవచ్చే వేసవికాలం దృష్ట్యా ప్రజలందరికీ తాగునీటి సమస్య లేకుండా చూడాలని, మలేరియా డెంగ్యూ వంటి వ్యాధుల వ్యాప్తి జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. వెలగపూడి సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వేసవికాలం దృష్ట్యా తాగునీటి సరఫరా, వివిధ రకాల వ్యాధుల వ్యాప్తి, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్, ఎమ్మెస్ఎంఇ సర్వే, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రాయచోటి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూమార్చి నుండి వేసవికాలం మొదలవుతున్నందున అన్ని గ్రామాలు మరియు పట్టణాలలో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీటి సరఫరా జరగాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా వంటి వ్యాధులు వ్యాప్తి జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ గురించి మాట్లాడుతూ అన్న క్యాంటీన్లు, ఏపీఎస్ఆర్టీసీ బస్ స్టేషన్ల నిర్వహణ, ముఖ్యమైన దేవాలయాల నిర్వహణ, పింఛన్ల పంపిణీ, తదితర అంశాలపై లబ్ధిదారుల నుంచి ఐవీఆర్ఎస్ ద్వారా తీసుకున్న అభిప్రాయాలపై సంబంధిత శాఖలతో సమావేశం నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఎం ఎస్ ఎం ఈ పార్కుల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ.... అన్నమయ్య జిల్లాలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారిని ఆదేశించారు. నీటి పరీక్షలు ఎక్కువగా నిర్వహించి జిల్లాలో మలేరియా డెంగ్యూ వంటి వ్యాధుల వ్యాప్తి జరగకుండా చూడాలని డిఎంహెచ్వోను ఆదేశించారు. అనంతరం వివిధ శాఖల అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మధుసూదన్ రావు, సిపిఓ వెంకట్, రాయచోటి మున్సిపల్ కమిషనర్ వాసు, పిడి డిఆర్డిఏ, పిడిఐసిడిఎస్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఇ, ఎస్పీడీసీఎల్ ఎస్ ఇ, డిపిఓ, తదితర అధికారులు పాల్గొన్నారు.



**మంత్రాలయం లో రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి,ఐటి,ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్స్,ఆర్టీజీ శాఖా మంత్రి వర్యులు నారా లోకేష్ కు ఘన స్వాగతం**

**కర్నూలు/మంత్రాలయం, మార్చి 01:**

మంత్రాలయంలో రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి,ఐటి,ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్స్,ఆర్టీజీ శాఖా మంత్రి వర్యులు నారా లోకేష్ కు ఘన స్వాగతం లభించింది.శనివారం విజయవాడ నుండి మంత్రి లోకేష్ మంత్రాలయం స్కూల్ గ్రౌండ్ కు ఉదయం 9.35 గంటలకు చేరుకున్నారు..ఈ సందర్భంగా అధికారులు, ఎంపీ, ఎమ్మెల్సీ లు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు,ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు.మంత్రి లోకేష్ కు స్వాగతం పలికిన వారిలోజిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి,కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మంత్రాలయం టీడీపీ ఇంఛార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు. శ్రీ రాఘవేంద్ర స్వామి గురువైభవోత్సవ వేడుకల్లో పాల్గొన్న అనంతరం మధ్యాహ్నం 12.57 గంటలకు మంత్రి విజయవాడ బయలుదేరి వెళ్లారు.ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు మంత్రికి ఘనంగా వీడ్కోలు పలికారు.



# 75 కుటుంబాలు బిజెపి లో చేరికలు

**కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్)**

శనివారం:-ఆదోని నియోజకవర్గము పరిధిలోని ధనాపురం సర్పంచ్ చంద్రశేఖర్, చిన్న పెండేకల్లు చిలుక జయరాం,గోనబావి మాజీ ఎంపిటిసి గోవిందు ఆధ్వర్యంలో పై మూడు గ్రామాలకు నుండి 75 కుటుంబాలు వైఎస్సార్ పార్టీ, తెలుగుదేశం పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే శ్రీ డాక్టర్ పివి పార్థసారథి గారి కార్యాలయములో భారతీయ జనతా పార్టీ లో చేరడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్థసారథి గారు మాట్లాడుతూ ఆదోని నియోజకవర్గములో వైఎస్సార్ పార్టీ సాయిప్రసాద్ రెడ్డి కుటుంబపాలనతో విసిగి వేసారి కూటమి ప్రభుత్వము లో నేను చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై నాకు అండగా నిలవడానికి వచ్చిన మీ అందరికీ భారతీయ జనతా పార్టీలోకి ఆహ్వానం పలకడమే కాకుండా ఆదోని నియోజకవర్గ అభివృద్ధిలో మిమ్మల్ని అందరినీ భాగస్వాములను చేసి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని బిజెపి పార్టీలో చేరిన నాయకులకు, కార్యకర్తలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు వెల్లాల మధుసూదనశర్మ,కల్లుపోతుల సురేష్, రంగన్న యాదవ్, రంగస్వామి, విశ్వనాథ్,గోనబావి రాముడు, మొదలైన వారు పాల్గొన్నారు.

# విమానయాన శాఖ మంత్రిని కలిసిన ప్రణీత్ ఫౌండేషన్ ఫౌండర్.

**ఉదయం న్యూస్ ప్రతినిధి తిరుపతి జిల్లా**



చెన్నై విమానాశ్రయంలో తిరుపతి కి చెందిన ప్రణీత్ ఫౌండేషన్ ఫౌండర్ అండ్ చైర్మన్ ప్రణీత్ పెనుమాడు కేంద్ర విమానయాన శాఖామంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడును శాలువతో సత్కరించి పుష్పగుచ్చం అందజేయగా ప్రణీత్ ఫౌండేషన్ వారు చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు.వారితోపాటు టీటీడీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ బ్యాంకు ప్రెసిడెంట్ ఆర్ కిషోర్ ఉన్నారు.

# సీఎంకు స్వాగతం పలికిన రాష్ట్ర వన్నెయకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్.

**ఉదయం న్యూస్ ప్రతినిధి తిరుపతి జిల్లా**



గంగాధర్ నెల్లూరు మండలం రామానాయుడు పల్లి వద్ద ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్న విషయం విదితమే. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు నాయుడును ఆంధ్ర రాష్ట్ర వన్నెయకుల క్షత్రియ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ , చిత్తూరు టిడిపి జిల్లా అధ్యక్షులుబ్ల్ డాక్టర్ సి ఆర్ రాజన్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు పట్టభద్రులు ఎలక్షన్లలో పరిశీలకులుగా తన సేవలు అందించిన సి ఆర్ రాజన్ ను అభినందించారు.

# ఆళ్లగడ్డ పట్టణంలోని అమ్మవారి శాల వీధిలో పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు...

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఒకటవ తారీఖున ఏమి ఇచ్చిన ఇవ్వకున్నా ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరికీ పెన్షన్ మాత్రం కచ్చితంగా ఇస్తారన్న భరోసా ఇచ్చిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం. ఎన్డీఏ ప్రభుత్వానికి ప్రజల తరఫున మరియు నా తరఫున కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాం....గత ప్రభుత్వంలో టైం కు పెన్షన్ ఇస్తారా ఇవ్వడమో పక్కన పెడితే పింఛన్లు ఉంటాయో తీసివేస్తారో అనే భయం ప్రజల్లో ఉండేది. చంద్రబాబు నాయుడు గారు ప్రభుత్వం లో బడ్జెట్లో ఉన్న కూడా ఎక్కడ కూడా ప్రజలకు ఇబ్బంది కలగ కుండా ఒకటో తారీఖున పింఛన్ ఇవ్వడం జరుగుతుంది....వైసిపి నాయకులు వాళ్లకు ఏమి చేయాలో తెలియక అప్పుడప్పుడు మీడియాలోనైనా కనబడితే వాళ్ల చుట్టూ ఉండే కార్యకర్తలకైనా గుర్తుంటామని మీడియాలో కనిపిస్తున్నారు తప్ప ఏదైనా అవసరమైన మాటలు మాట్లాడుతున్నారా...ప్రతిపక్ష హెూదా కు కూడా మీరు అనర్హులని తేల్చి చెప్పిన ప్రజలు కనుక మీరు ఎవరు ఏం మాట్లాడినా ఏం చేసినా గాని ప్రజలెవరు వైసిపి పార్టీని నమ్మే పొజిషన్లో లేరు. రాబోయే రోజుల్లో 11 సీట్లు కాదు కదా కేవలం ఒక్క సీటుకే మిమ్మల్ని పరిమితం చేస్తారని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు తెలిపారు...అసెంబ్లీలో సమస్యల గురించి మాట్లాడమంటే అక్కడికి వచ్చి పేపర్లు చింపేసి అసెంబ్లీ నుంచి వెళ్ళిపోతున్నారు వైయస్ జగన్ మోహన్ రెడ్డి మొన్న గుంటూరు వెళ్లి రైతుల గురించి మాట్లాడడం జరిగింది అక్కడ మాట్లాడేది ఏదో అసెంబ్లీలో మీరు మాట్లాడి ఉంటే బాగుండేది కదా. మీరు అసెంబ్లీలో మాట్లాడలేరు ఎందుకంటే ప్రజలకు ఎక్కడ ఏ సమస్యలు లేవు కావాలనే మీరు సృష్టించుకొని మరి చేస్తున్నారు...సూపర్ సిక్స్ పథకాల గురించి మాట్లాడే ముందు తెలుసుకొని మాట్లాడండి గ్యాస్ సిలిండర్లు ఆల్రెడీ ఒకటి ఇచ్చాము మళ్లీ త్వరలోనే ఇస్తాము అలాగే తల్లికి వందనం త్వరలోనే ఇస్తాము సూపర్ సిక్స్ పథకాల్లో ఏమైతే ఇస్తామని చెప్పామో ప్రతి ఒక్కటి అమలు చేసి చూపిస్తామని ప్రజలందరికీ తెలియజేసు న్నాము...గత ఐదు సంవత్సరాలు రాజధాని ఏది అంటే చెప్పలేని పొజిషన్లో ఆంధ్ర రాష్ట్ర ప్రజలం దరూ ఉన్నారని మనందరికీ తెలుసు. మూడు రాష్ట్రాలుగా విభజన చేసి రాష్ట్రాలకు ప్రాంతాలకు గొడవలు పెట్టే లాగా చేసారు రాయలసీమకు జ్యుడిసరి క్యాపిటల్ తెస్తానని చెప్పారు ఏం చేశారు

ఉదయం న్యూస్

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుగా ఈటెల రాజేందర్..!

హైదరాబాద్ ప్రతినిధి,ఉదయం న్యూస్



రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు ఉన్న నాయకుడు
ఉద్యమ సమయంలో కేసీఆర్ తర్వాత స్థానం
బీసీ నాయకుడుగా ప్రతిపక్షాలను ధీటుగా పోరాటం
షార్ట్ లిస్ట్ లో ఈటల రాజేందర్, డీకే అరుణ, రామచంద్రరావు

తెలంగాణ భారతీయ జనతా పార్టీ బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నిక క్లైమాక్స్‌కి చేరుకుంది. రాష్ట్ర బీజేపీకి కొత్త రథసారథి వస్తారని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటించడంతో. కౌన్ బనేగా తెలంగాణ బీజేపీ చీఫ్, అంటూ కాషాయ పార్టీలో చర్చనీయాంశంగా మారింది అయితే ఇదే కొశ్చన్ పై గతకొన్ని రోజులుగా పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్ హాట్ డిబేట్స్ నడుస్తున్నాయ్. అయితే టీబీజేపీ అధ్యక్షుడి ఎన్నిక ఆల్ మోస్ట్ క్లైమాక్స్‌కి చేరుకుంది. షార్ట్ లిస్ట్ సైతం సిద్ధమైనట్లు తెలుస్తోంది. తెలంగాణ బీజేపీ అధ్యక్ష రేసులో ముగ్గురు నేతలు ఉన్నట్లు పేర్కొంటున్నారు. షార్ట్ లిస్ట్‌లో ఈటల రాజేందర్, డీకే అరుణ, రామచంద్రరావు పేర్లు ఉన్నట్లు సమాచారం.

పార్టీలో మొదట్నుంచి ఉండడం, ఆర్ఎస్ఎస్ మద్దతుతో అధ్యక్ష పదవి కోసం రామచంద్రరావు ప్రయత్నాలు చేస్తున్నారు. సునీల్ బన్సల్, బీఎల్ సంతోష్ సహా ముఖ్యనేతలతో ఇప్పటికే అధ్యక్ష పదవి ఆశిస్తున్న నాయకులు సమావేశమయ్యారు. అయితే హైకమాండ్ మహిళా కోటాలో డీకే అరుణ పేరు పరిశీలిస్తున్నట్లు కూడా చెబుతున్నారు. రెడ్డి సామాజికవర్గ సమీకరణాలు డీకే అరుణకు ప్లస్ పాయింట్స్ గా చెబుతున్నారు. అయితే ముగ్గురిలో రేసులో ఈటల రాజేందర్ ముందున్నట్లు చెబుతున్నారు. తెలంగాణలో బీసీ నినాదం వినిపించేందుకు ఈటల ఆప్షన్ అని సుదీర్ఘ రాజకీయ అనుభవం ఈటలకు ప్లస్ పాయింట్ అవుతుందని చెబతున్నారు. అయితే షార్ట్ లిస్ట్ లో ఉన్న పేర్లను పరిశీలించిన తర్వాత త్వరలోనే కొత్త అధ్యక్షుడిని మోదీ, అమిత్ షా ఫైనల్ చేయనున్నట్లు చెబుతున్నారు.
ప్రస్తుతం తెలంగాణ అధ్యక్షుడిగా ఉన్న కిషన్‌రెడ్డి ప్లేస్‌లో గతకొన్ని రోజులుగా చాలా పేర్లే వినిపించాయి. ఈటలతో పాటు ధర్మపురి అర్వింద్, రఘునందన్‌రావు పేర్లు తెరపైకి వచ్చాయి. కేంద్రమంత్రి బండి సంజయ్ కూడా ఉంటారనే ప్రచారం కూడా జరిగింది. ఐతే అన్నీ తోసిపుచ్చుతూ ఇప్పుడు 3 పేర్లను షార్ట్‌లిస్ట్ చేసినట్టు తెలుస్తోంది. ఈటల, డీకే అరుణ, రామచంద్రరావు. ఈ ముగ్గురిలో ఒకరు అధ్యక్ష బాధ్యతలు చేపట్టే ఛాన్స్ ఎక్కువగా కనిపిస్తోందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# ఒకే రోజు వెయ్యి కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు.

ఉదయం న్యూస్ వనపర్తి

ఆదివారంతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిఎనుముల రేవంత్ రెడ్డి వనపర్తి జిల్లాకు రాకవెయ్యి కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనఎమ్మెల్యే మెగా రెడ్డి వెల్లడి
బిలిఏర్పాట్లను పరిశీలించిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి మల్లు రవి . విలేకరుల సమావేశంలో మాట్లాడిన మంత్రి జూపల్లి ఎంపీ డాక్టర్ మల్లురవి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిలి. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి వనపర్తికి వస్తున్న సందర్భంగా నిర్వహించే కార్యక్రమాల ఏర్పాట్లను గురువారం ఎంపీ మల్లు రవి ఎమ్మెల్యే మేఘారెడ్డి లు పరిశీలించారు
మొదటగా హెలిపాడ్ ఏర్పాట్లను పరిశీలించిన వారు అనంతరం పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించే బహిరంగ సభాస్థలి, జూనియర్ కాలేజీ ఆవరణలో ఏర్పాటుచేసే శంకుస్థాపనల ఏర్పాట్లును పరిశీలించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారుఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ.సీఎం గా పదవి చేపట్టిన తర్వాత రేవంత్ రెడ్డి తాను చదువుకున్న ఊరికి తొలిసారి రానున్నారని తెలిపారు. 14 నెలల కాలంలో వనపర్తిలో రూ.397 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు సహకారం అందించారన్నారు.మార్చి 2 తేదీ నాడు రూ.721 కోట్లకు సంబంధించి శంకుస్థాపనలు చేయబోతున్నారని చెప్పారు.వనపర్తిలో వెంకటేశ్వర స్వామి టెంపుల్ అభివృద్ధికి రూ.1 కోటితో, శంకుస్థాపన చేయనున్నారన్నారు. రూ.257 కోట్లతో హాస్పిటల్ నిర్మాణానికి, రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్



పాఠశాలకు శంకుస్థాపన చేయనున్నారని చెప్పారు. రూ.60 కోట్లతో తాను చదువుకున్న జడ్పీ స్కూల్, జూనియర్ కళశాల అభివృద్ధి కి శంకుస్థాపన చేయనున్నారన్నారు. రూ.22 కోట్లతో ఐటీ టవర్ కు, రూ. 81 కోట్లతో కోర్టు కాంప్లెక్స్ నిర్మాణానికి, రాజనగరం నుంచి పెద్దమందడి రోడ్డుకు రూ.40 కోట్లతో శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు.అనంతరం నాగర్కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ సీఎం



వనపర్తిలో చదువుకున్న నేపథ్యంలో, ఆయనకు ఇక్కడి ప్రాంతంలో మంచి అనుబంధం ఉన్న కారణంగా వనపర్తి అసెంబ్లీ అభివృద్ధి కోసం రూ.721 కోట్లతో శంకుస్థాపనలు చేయబోతున్నారన్నారు. సీఎం రేవంత్ ఆయనతో చదువుకున్న వారందరితో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొననున్నాం న్నారు.లిఆయన ఇక్కడ ఉన్నప్పుడు పార్వతమ్మ అనే వారి ఇంట్లో ఉండి చదవుకున్నారని, వారి ఇంటికి కూడా సీఎం రాబోతున్నారన్నారుఎస్ఎల్బీసీ పై మాట్లాడే నైతిక హక్కు బిఆర్ ఎస్ పార్టీకి లేదని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక,సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాసనసభ్యులు తూడి మెగారెడ్డి నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి లతో కలిసి ఏర్పాటుచేసిన మీడియా సమావేశం ఆయన మాట్లాడారు

# ఎన్నికల హామీలు అమలకు బడ్జెట్లో అధిక ప్రాధాన్యం.

**విద్య వైద్య వ్యవసాయ మహిళా సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యం.**

**నిధులు మళ్లింపుకు అవకాశం లేకుండా బడ్జెట్.**

**గత బడ్జెట్ తో పోలిస్తే సంక్షేమానికి అధిక ప్రాధాన్యమిచ్చిన కూటమి ప్రభుత్వం.**

**బద్వేలు నియోజకవర్గ కూటమి నాయకులు మంచూరు సూర్యనారాయణ రెడ్డి బోవిల్ల నందగోపాల్ రెడ్డి గుర్రంపాటి వెంగళరెడ్డి బిజీ వేముల రామచంద్ర రెడ్డి బిగ్ బాస్.**

బద్వేలు ఉదయం ప్రతినిధి

ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలకు బడ్జెట్లో అత్యధిక ప్రాధాన్యం ఇవ్వడం జరిగిందని, ఇది కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనంగా అద్దం పడుతోందని బద్వేలు నియోజకవర్గ కూటమి నాయకులు సూర్యనారాయణ రెడ్డి నందగోపాల్ రెడ్డి వెంగళరెడ్డి రామచంద్రారెడ్డి బిగ్ బాస్ అన్నారు. శనివారం బద్వేల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన బడ్జెట్ పై సుదీర్ఘంగా వివరణ ఇచ్చారు. బడ్జెట్లో విద్య, వైద్య, వ్యవసాయ రంగాలతో పాటు మహిళా శిశు సంక్షేమానికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు. మరి ముఖ్యంగా నిధుల మళ్లింపుకు అవకాశం లేకుండా ఈ బడ్జెట్ను రూపొందించడం జరిగిందని హర్షం వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన మొట్టమొదటి పూర్తిస్థాయి బడ్జెట్లో సంక్షేమానికి, అభివృద్ధికి, హామీల అమలుకు సమ ప్రాధాన్యత ఇచ్చి స్వర్ణాంధ్ర
నిర్మాణానికి బాటలు వేయడం జరిగిందన్నారు.వైసీపీ చేసిన విధ్వంసాల నుంచి వ్యవస్థలను పునరుద్ధరిస్తూ అనేక సవాళ్లను, సంక్లిష్ట పరిస్థితులను అధిగమించి రాష్ట్రాన్ని పునర్నిర్మించేలా బడ్జెట్ ను రూపొందించిన ఆర్థిక
శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ కు, ముఖ్యమంత్రి నారా
చంద్రబాబునాయుడు కు ధన్యవాదాలు తెలిపారు.
బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, రైతుల, మహిళల కొనుగోలు శక్తి పెరిగేలా, ప్రాంతీయ అసమానతలు అధిగమించేలా అభివృద్ధి వికేంద్రీకరణకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా బడ్జెట్
రూపొందించారన్నారు.
గత ప్రభుత్వపు దుర్మార్గపు పన్నులు తొలగిస్తూ ప్రజలపై ఎటువంటి కొత్త పన్నుల భారం
మోపకుండా రాష్ట్రానికి రెవెన్యూ సమకూరేలా బడ్జెట్ ను రూపొందించారన్నారు.
మూలధన వ్యయానికి ఖర్చు పెట్టకపోతే రాష్ట్ర ఆర్థిక వృద్ధి ఉండదనే ప్రాథమిక సూత్రాన్ని
పాటించి బడ్జెట్ లో మూలధన వ్యయానికి అధిక నిధులు కేటాయించడం జరిగిందని వివరించారు. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం మూలధన వ్యయం కోసం 59 శాతం ఖర్చు చేస్తే, 2019-24 మధ్య వైసీపీ ప్రభుత్వం కేవలం 22 శాతం ఖర్చు చేసిందని,జగన్ పాలనలో మూలధన వ్యయం 60 శాతం తగ్గిందన్నారు.ఎన్టీఆర్ భరోసా కోసం రూ.27,518 కోట్లు, తల్లికి వందనం కోసం రూ.9407 కోట్లు,
అన్నదాత సుఖీభవకు రూ.6300 కోట్లు, పోలవరానికి రూ.6705 కోట్లు, బీసీ, ఎస్సీ,
ఎస్టీ విద్యార్థుల స్కాలర్ షిప్ ల కోసం రూ.3377 కోట్లు, ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్యుత్
కోసం రూ.400 కోట్లు, రహదారుల నిర్మాణం కోసం రూ.4220 కోట్లు, విద్యుత్ శాఖకు
రూ.13600 కోట్లు,జూన్ 12, 2024 నాటికి ఉన్న రూ.22,500 కోట్ల పాత బకాయిలను, గత ప్రభుత్వం
నిలిపేసిన కేంద్ర ప్రాయోజిత పథకాల్లో 73 పథకాలను కూటమి ప్రభుత్వం పున:ప్రారంభించిందన్నారు.
ఎన్టీఆర్ భరోసా, దీపం-2.0 పథకాలకు రూ.31,613 కోట్లు











విడుదల చేసి ప్రజలకు
అండగా నిలబడింది.మేనిఫెస్టో అమలుకు ప్రాధాన్యత : ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలుకు బడ్జెట్ లోఅధిక ప్రాధాన్యత ఇవ్వడం ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధికి అద్దం పడుతుందన్నారు.
ఎన్టీఆర్ భరోసా పింఛన్లు రూ.4,000, దివ్యాంగులకు రూ.15 వేలు, అన్న క్యాంటీన్లు
204 ఏర్పాటు, అర్చకులు, ఇమామ్ లు, మౌజన్ లకు గౌరవ వేతనం పెంపు, 16,437
పోస్టులతో డీయస్సీ వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టామన్నారు. రైతులకు పెట్టుబడి సయానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తూ అన్నదాత సుఖీభవ పథకానికి బడ్జెట్ లో రూ.6,300 కోట్లు కేటాయించడం ద్వారా రైతులకు వెన్నుదన్నుగా
నిలబడుతుందన్నారు.సాగుకు అవసరమైన పెట్టుబడి వెతుక్కోవాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వమే సహకారం
అందిస్తుందని అన్నారు.రైతే ముందు:కూటమి ప్రభుత్వ ప్రాధాన్యతలో రైతే సంక్షేమమే ప్రధానం అన్న విషయం
ఈ బడ్జెట్ కేటాయింపుల ద్వరా మరోసారి స్పష్టమైందన్నారు.
వ్యవసాయ అనుబంధ రంగాలకు భారీ ఎత్తున నిధులు కేటాయించడం జరిగిందని,
పంటలకు మద్దతు ధర కల్పించేలా, రైతాంగానికి వెన్నుదన్నుగా నిలిచేలా కేటాయింపులు
జరపడం చారిత్రాత్మకం అన్నారు.
కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మైక్రో ఇరిగేషన్ కోసం 2024 జులైలోనే రూ.176
కోట్లు విడుదల చేసి అదనంగా 80 వేల హెక్టార్లను సాగులోకి తెచ్చేందుకు ప్రణాళికలు
రూపొందించిందన్నారు.
ధాన్యం పెండింగ్ బకాయిలను రూ. 1674 కోట్లు చెల్లించడంతోపాటు ఈ 8 నెలల్లో
32.7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 48 గంటలు రూ.7,564 కోట్లు
చెల్లించడం జరిగిందన్నారు.
వైద్య రంగానికి ప్రాధాన్యత : గత ప్రభుత్వ అసమర్థత వల్ల నిర్వీర్యమైన వైద్య రంగాన్ని
గాడిలో పెట్టేలా బడ్జెట్ లో పెద్ద ఎత్తున రూ.19,265 కోట్లు నిధులు కేటాయించాడం జరిగిందన్నారు.
మహిళా సంక్షేమం : మహిళ సంక్షేమమే కుటుంబ, సమాజ సంక్షేమమని మహిళా, శిశు



సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ ఈ బడ్జెట్ లో రికార్డు స్థాయిలో రూ.4,332
కేటాయించడం జరిగిందన్నారు.
అలాగే విద్య, సాగునీటి రంగం, ఐటీ, పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి, మౌలిక సదుపాయాల
కల్పన వంటి ఇతర రంగాలకు బడ్జెట్ లో భారీ కేటాయింపులు
చేశారన్నారు.విద్యారంగం బలోపేతం : బడ్జెట్ లో 10.8శాతం మేర నిధులు విద్యా రంగానికి
కేటాయించడం జరిగింది. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో 2.43 లక్షల మంది విద్యకు
దూరమవడం జరిగింది. పాఠశాల విద్యకు రూ.31,806 కోట్లు కేటాయించి విద్యా
రంగాన్ని బలోపేతం చేసింది. 2025-26 విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు 'తల్లికి వందనం' కింద రూ.15 వేలు
1వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ప్రభుత్వం ఇస్తుంది.
సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర పథకం కింద 35.69 లక్షల మంది విద్యార్థులకు
ఉచితంగా పుస్తకాలు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం కింద పౌష్టికాహారం
అందిస్తుంది.ప్రపంచవ్యాప్తంగా 100 టాప్ విశ్వవిద్యాలయాల్లో మన విశ్వవిద్యాలయాలు నిలపడమేలక్ష్యంగా విద్యాశాఖ పనిచేస్తోంది.
సంక్షేమానికి పెద్దపీట : సంక్షేమ పథకాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ ఉపప్రణాళికలకు కేటాయింపులు పెంచడం జరిగింది.గత బడ్జెట్ తో పోలిస్తే కూటమి ప్రభుత్వం సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చింది.బీసీ సంక్షేమానికి రూ.47,456 కోట్లు,
ఎస్సీ సంక్షేమానికి రూ.20,281 కోట్లు,ఎస్టీ సంక్షేమానికి రూ.8,159 కోట్లు,మైనారిటీ సంక్షేమానికి రూ.5,434 కోట్లు,
ఈ. డబ్ల్యూ ఎస్ సంక్షేమం కోసం రూ.10,619 కోట్లు కేటాయించి బడుగు బలహీనవర్గాలఅభివృద్ధికి బాటలు వేశాం.గత ప్రభుత్వం సంక్షేమం పేరుతో నిధులు కేటాయించి వివిధ పథకాలకు మళ్లించడంజరిగింది.నిధుల దారి మళ్లింపుకు అవకాశం లేకుండా బడ్జెట్ ను రూపొందించడం జరిగిందన్నారు. మొత్తం బడ్జెట్ వివరాలను ఆయన వివరించారు.రాష్ట్ర పునర్నిర్మాణానికి పునాదిలా బడ్జెట్ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ ఉన్నదని అన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి మొత్తం బడ్జెట్ రూ.3,22,359 కోట్లు.
రెవెన్యూ వ్యయం అంచనా.




## దాడులు చేసిన వారి చిట్టాను పింకు బుక్‌లో రాసుకుంటాం: కవిత హెచ్చరిక

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

సమయం వచ్చినప్పుడు వారి సంగతి తేలుస్తామన్న కవిత
సింగోటం ఆలయానికి కేసీఆర్ రూ.17 కోట్లు మంజూరు చేశారన్న కవిత.
ఆ నిధులను జూపల్లి కృష్ణారావు రద్దు చేశారని ఆరోపణ,
తమ పార్టీ నాయకులు కార్యకర్తలపై దాడులు చేసిన వారి చిట్టా పింకు బుక్‌లో రాసు కుంటామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. తమకు సమయం వచ్చినప్పుడు వారి సంగతిని తేలుస్తామని ఆమె హెచ్చరించారు. కొల్లాపూర్ మండలం సింగోటం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డితో కలిసి ఆమె మీడియాతో మాట్లాడుతూ, సింగోటం లింగాకార లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం కోసం గతంలో కేసీఆర్ రూ.17 కోట్లు మంజూరు చేస్తే, ఆ నిధులను జూపల్లి కృష్ణారావు రద్దు చేయడం దారుణమని పేర్కొన్నారు.
ఒక ప్రభుత్వంలో ఇచ్చినటువంటి పథకాలు తర్వాత ప్రభుత్వం కొనసాగించాలని అన్నారు. అప్పుడే ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. ప్రజల మీద కక్ష కట్టినట్లుగా దేవుడిపై కూడా కక్ష కట్టి రూ.17 కోట్లను రద్దు చేయించడం విడ్డూరమని అన్నారు. ఈ రద్దు చేసిన నిధులను తక్షణమే ఆలయ అభివృద్ధి కోసం ఉపయోగించాలని డిమాండ్ చేశారు.
కొల్లాపూర్ నియోజకవర్గంలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ సామాజిక మాధ్యమంలో పోస్టులు పెడుతున్న బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టి ఇబ్బంది పెడుతున్నారని ఆమె అన్నారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ కార్యకర్త శ్రీధర్ రెడ్డిని హత్య చేశారని ఆరోపించారు. జూపల్లి కృష్ణారావు టూరిజం మంత్రిగా కాకుండా కొల్లాపూర్ నియోజకవర్గానికి అప్పుడప్పుడు వస్తూ టూరిస్ట్ మంత్రి గా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

## బద్వేలు ఆర్టీసీ బస్టాండ్ లో గోపవరం మండలం వాసి మృతి

బద్వేలు ఉదయం ప్రతినిధి



బద్వేలు ఆర్టీసీ బస్టాండ్ లో శనివారం గోపవరం మండలం బెడుసుపల్లి గ్రామానికి చెందిన ఎం తిరుపాల్ అనే వ్యక్తి అకస్మాత్తుగా మృతి చెందాడు గుండెపోటు కారణంగా తిరుపాలు మృతి చెందినట్లు అతన్ని పరీక్షించిన వైద్య సిబ్బంది చెప్పడం జరిగింది
011
ఉదయం న్యూస్ వనపర్తి
వనపర్తి లో చదువుకున్న సీఎం రేవంత్ రెడ్డి కి స్వాగతం సుస్వాగతం. అలాగే నాలుగు సంవత్సరాలుగా మా పోరాటాన్ని స్వాగతించి, ప్రారంభం చేస్తున్న నూతన భవనాలకు బీసీ ఎమ్మెల్యేల పేర్లు పెట్టడం స్వాగతిస్తున్నాం. అలాగే కీ"శే" జయరాములు విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్న. అఖిలపక్ష ఐక్యవేదిక వనపర్తి జిల్లా.

గత నాలుగు సంవత్సరాలుగా అఖిలపక్ష ఐక్యవేదిక బీసీ ఎమ్మెల్యేల విగ్రహాల గురించి, వారి చేసిన సేవల గురించి పోరాటం చేస్తే, ఫలితంగా రేపు వనపర్తికి రాబోతున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభం చేస్తున్న సమీకృత రెసిడెన్షియల్ భవనాలకు జయ రాములు పేరు, 500 పడకల ఆసుపత్రికి డాక్టర్ బాలకృష్ణయ్య పేరు పెట్టడం స్వాగతిస్తున్నాము. ఎమ్మెల్యే మెగా రెడ్డికి కి సీఎం రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాము.
అయితే మేము నాలుగు సంవత్సరాలుగా ముగ్గురు బీసీ ఎమ్మెల్యేల విగ్రహాల గురించి పోరాటం చేసాము. దాంట్లో డాక్టర్ బాలకిష్టయ్య విగ్రహాన్ని పెట్టడం జరిగింది. జయరాములు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని విన్నవించుకుంటున్నాము. మున్సిపల్ కౌన్సిల్లో తీర్మానం కూడా చేయించాము. కనుక వీటిపై శ్రద్ధ వహించి టౌన్ హాల్లో జయ రాములు విగ్రహాన్ని పెట్టి , టౌన్ హాల్ కూడా జయరాములు పేరు మీదుగా ఓపెన్ చేయాలని కోరుతున్నాము.గతంలో కేంద్రమంత్రి జయపాల్ రెడ్డి జయరాములు పేరు మీద పంచాయతీ రాజ్ గెస్ట్ హౌస్ ను ఓపెన్ చేశారు. ఇప్పుడు వారి పేరు తూడ్చి వేశారు. దాన్ని కూడా పుణరుద్దరించాలి.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, టిడిపి రాష్ట్ర నాయకులు కొత్త గొల్ల శంకర్, సీనియర్ నాయకులు పుట్టపాక బాలు, బీసీ నాయకులు గౌని గాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, శ్రీనివాసులు, పాషా తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల అభివృద్ధి మా లక్ష్యం...

కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 28, (ఉదయం న్యూస్):



కొలిమిగుండ్ల మండలంలోని బెలుము సింగవరం గ్రామంలో టిడిపి నాయకుడు దోనపాటి శంకర్ రెడ్డి, కట్టుబడి రామ్మోహన్ ఆధ్వర్యంలో బెలుము సింగవరం గ్రామంలో ఉన్న చెరువు కట్టపై కంప చెట్లను తొలగించి వాటిని విక్రయించిన డబ్బులతో బెలుము సింగవరం గ్రామంలో ఉండే దేవాలయాలకు 80 లీటర్ల దీపం నూనెను ఆలయ అర్చకులకు టిడిపి నాయకుడు శంకర్ రెడ్డి శుక్రవారం నాడు అందజేశారు. గ్రామాభివృద్ధికి సహకరించిన గ్రామ పెద్దలకు ప్రజలకు టిడిపి నాయకుడు శంకర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దొమ్మరి వెంకటసుబ్బయ్య, రమణ, పూజారి శ్రీనివాసులు, చిన్న మౌలాలి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్



# శ్రీ పరాసరేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా మహా అన్నసంతర్పణ...

**ఉదయం న్యూస్ ప్రతినిధి తిరుపతి జిల్లా**

అన్ని దానాలలో కన్నా అన్నదానం మహా గొప్పదని ఆంధ్ర ప్రదేశ్ వన్నేయకుల డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిత్తూరు జిల్లా టిడిపి అధ్యక్షులు డాక్టర్ సి ఆర్ రాజన్ అన్నారు.

తిరుచానూరు వద్దగల యోగిమల్లవరంలో వెలసి ఉన్న శ్రీ కామాక్షి అంబా సమేత పరాసరేశ్వర స్వామి వారి ఆలయంలో మహాశివరాత్రి పురస్కరించుకొని మహా అన్నసంతర్పణ కార్యక్రమం కోలాహలంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ సి.ఆర్ రాజన్ కు ఆలయ చైర్మన్ నీలకంఠం ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం



పలికారు. ముందుగా శ్రీ పరాసరేశ్వర స్వామి వారిని దర్శించుకున్న డాక్టర్ సి.ఆర్ రాజన్ అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొని తన వంతు సేవలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి శివరాత్రికి క్రమం తప్పకుండా అన్నదాన కార్యక్రమం చేపడుతున్న డిస్కో శివాను ప్రత్యేకంగా అభినందించారు. అన్ని దానాల్లో కన్నా అన్నదానం చాలా గొప్పదని చెప్పారు. మహాశివరాత్రి సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషకరంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు కూటమి నాయకుడు తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఇన్నర్వెల్ క్లబ్ ఆఫ్ ఆళ్లగడ్డ వారి ఆధ్వర్యంలో వంటల పోటీల కార్యక్రమానికి అమ్మవారి శాలలో ముఖ్య అతిథిగా హాజరవ్వడం జరిగింది.అమ్మవారి శాలలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపించిన ఆలయ అర్చకులు.ఇన్నర్ వెల్ క్లబ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వంటల పోటీల కార్యక్రమంలో పాల్గొని మహిళలు చేసిన పిండి వంటలు రుచి చూడటం జరిగింది.అనంతరం పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది. అనంతరం మహిళలతో మాట్లాడుతూ ప్రతి ఒక్క మహిళ చాలా చక్కగా వంటలు చేశారని ఈ ప్రతిభను ఇక్కడే కాకుండా ఇంకా పై స్థాయికి వెళ్లాలని తెలపడం జరిగింది.ఇన్నర్ వెల్ క్లబ్ ఆళ్లగడ్డలో మొట్టమొదటిసారిగా ఆడవారి కోసం అని మన దివంగత భూమా శోభా నాగిరెడ్డి గారు అప్పట్లో లక్ష రూపాయలు ఈ ఇన్నర్ వేల్ క్లబ్బుకు ఇవ్వడం వలన ఈ రోజు ఆళ్లగడ్డలో ఇన్నర్ వేల క్లబ్ ఒక సంస్థ లాగా తయారయింది. మహిళలందరికీ ఏ ఇబ్బంది ఉన్నా కూడా ఈ క్లబ్ ద్వారా మేం అందుబాటులో ఉంటామని ఇన్నర్ వెల్ క్లబ్ ప్రెసిడెంట్ తెలిపారు...

## భార్య ప్లాన్.. ప్రియుడు అటాక్:



**వరంగల్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

వరంగల్ లో సంచలనం సృష్టించిన యువ వైద్యుడు సుమంత్ రెడ్డి మర్డర్ కేసుతమ వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడని సుమంత్ ను హత్య చేసేందుకు ప్రియుడు సామ్యూల్ తో కలిసి సుమంత్ భార్య ఫ్లోరా ప్లాన్,ఈ నెల 20న సుమంత్ రెడ్డిపై సామ్యూల్ దాడిసుమంత్ రెడ్డి హత్యకు సహకరించిన ఏఆర్ కానిస్టేబుల్ రాజ్ కుమార్,ఎంజీఎంలో చికిత్స పొందుతూ అర్ధరాత్రి 12.51 గంటలు సుమంత్ రెడ్డి మృతి8 రోజులు మృత్యువుతో పోరాడి ఓడిన డాక్టర్ సుమంత్ఖాజీపేటలో సుమంత్ రెడ్డి అంత్యక్రియలు.

## బాలికలకు చట్టాలపై అవగాహన అవసరం..కృష్ణకుమారి... బాలికలు సైకిల్ తో ర్యాలీ...



**డుంబ్రిగుడఉదయం న్యూస్**

): బాలికలకు చట్టాలపై అవగాహన అవసరమని మానవ హక్కుల నేర నిరోధక సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కృష్ణకుమారి అన్నారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవం లో భాగంగా మండల ఐసిడిఎస్ సిడిపిఓ నీలిమ ఆధ్వర్యంలో శనివారం ఈనెల 1న భేటీ బచావో బేటి పడావో లో భాగంగా బాలికలకు సైకిల్ ర్యాలీ, సంస్కృతిక కార్యక్రమాలైన ధ్రింసా నృత్యాలతో అరకు పాడేరు ప్రధాన రహదారిలో ర్యాలీ నిర్వహిస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కృష్ణకుమారి మాట్లాడుతూ దేశంలో మహిళల పట్ల ఎన్నో అరాచకాలు జరుగుతున్నాయని చెప్పారు. వీటి నిరోధానికి ప్రభుత్వం అనేక చట్టాలు అమలు చేస్తుందని చెప్పారు. ఈ చట్టాలను ప్రతి ఒక్క మహిళ, బాలికలు వినియోగించుకోవాలని ఆమె చెప్పారు. చట్టాలు, బాలికల, మహిళల భద్రతకు సంబంధించిన అంశాలు వివరించడమే కాకుండా అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే సహాయ హెల్ప్ లైన్ నెంబర్లను కూడా ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సుందర్రావు, డిప్యూటీ తాసిల్దార్ ముజీబ్ విద్యార్థినిలు, ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి పర్యటన. సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జోగులాంబ జోన్-7 డిఐజి :



**వనపర్తి మార్చి-01:ఉదయం న్యూస్**

వనపర్తి జిల్లాలో తేది:02-03-2025 ఆదివారం రోజు తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా శనివారం రోజు జోగులాంబ జూన్-7 డిఐజి లిఎల్ ఎస్, చౌహన్ ఐపిఎస్, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ తో కలిసి ముందస్తు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు . వనపర్తి జిల్లాలో సీఎం శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ముందుగా పాలిటెక్నిక్ కళాశాల హెలిప్యాడ్ నుండి జెడ్పిహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల వరకు వరకు రూట్ బందోబస్తుని పరిశీలించారు. విఐపి కాన్వాయ్ వెళ్లే సమయంలో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా రోడ్ ఓపెనింగ్ పార్టీ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. (బహిరంగ సభకు) పబ్లిక్ మీటింగ్ కు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పబ్లిక్ మీటింగ్ వచ్చే వారికీ వనపర్తి ఆర్టిసి బస్ డిపోలో పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని పబ్లిక్ మీటింగ్కు వచ్చే వారు తమకు కేటాయించిన ప్రదేశాలలో మాత్రమే పార్కింగ్ చేయాలని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే డయల్100 కి ఫోన్ చేసి పోలీసువారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# 2వేల మంది యూఎస్ఎయిడ్ ఉద్యోగులపై వేటు




భారత ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు అందించే 21 మిలియన్ డాలర్ల (రూ.187 కోట్లు) ఆర్థి సాయాన్ని ఇటీవల యూఎస్ డిపార్ట్మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (డోజ్) రద్దు చేయడం. భారత ఎన్నికల్లో జోక్యం చేసుకోడానికి మాజీ అధ్యక్షుడు బైడెన్ ప్రయత్నించారంటూ పరోక్షంగా ఆరోపించడం కలకలం రేగింది. కీలకమైన ఉద్యోగులు తప్పించి.. 16 వందల మందిని తొలగించి.. వేలాది మందిని సెలవుపై పంపారు.

పలు దేశాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు, మానవతా సాయానికి యూఎస్ ఎయిడ్ సంస్థ ద్వారా అందుతున్న నిధులను డొనాల్డ్ ట్రంప్ నిలిపివేసిన విషయం తెలిసిందే. తాజాగా, ఆ సంస్థలోని 2 వేల మంది ఉద్యోగులను తొలగిస్తూ ఉత్తర్వులు వెలువరించారు. మిగితావారిలో కొందర్ని మినహాయించి వేలాది ఉద్యోగులను బలవంతపు సెలవుపై పంపుతున్నట్లు యూఎస్ఎయిడ్ వెబ్సైట్లోని నోటీసు ద్వారా తెలుస్తోంది. ఉద్యోగుల తొలగింపు విషయంలో ఫెడరల్ జడ్జి అనుమతుల తర్వాతే ట్రంప్ యంత్రాంగం ముందుకెళ్లింది.

ప్రభుత్వ చర్యలను నిలిపివేస్తూ ఉత్తర్వులను జారీ చేయాలని కోరిన ఉద్యోగుల విజ్ఞప్తిని యూఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి కార్ల్ నికోలస్ తిరస్కరించారు. అనవసరపు వ్యయాలను తగ్గించి, ప్రభుత్వ శాఖల్లో పారదర్శకతను పెంచేలా ఎలాన్ మస్క్ నేతృత్వంలోని డోజ్ ఇప్పటికే చర్యలు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో యూఎస్ఎయిడ్ ఉద్యోగులపై వేటు వేసింది. తాజాగా తీసుకొన్న ఈ నిర్ణయం మిగతా ఉద్యోగుల్లో భయాందోళనకు గురిచేస్తోంది. యూఎస్ఎయిడ్పై ఇప్పటికే ఉగ్రవాదుల సంస్థగా ట్రంప్, మస్క్ ఆరోపణలు చేస్తూ.. అందుకే నిధులను ఆపేస్తున్నట్లు ప్రకటించారు. ఇందులో భాగంగా దాదాపు 600 మంది సిబ్బందిని కార్యాలయ భవనంలోకి వెళ్లనీయకుండా నిలిపివేశారు. అయితే, ఈ ఆదేశాలపై ఫెడరల్ జడ్జి అమీర్ అలీ గతవారం తాత్కాలికంగా స్టే విధించారు. యూఎస్ఎయిడ్ ద్వారా సాయం అందించడానికి అమెరికా కాంగ్రెస్ సభ్యులు ఆమోదం తెలిపినప్పుడు ప్రభుత్వం దాన్ని ఎలా నిలిపేయగలదని న్యాయమూర్తి ప్రశ్నించారు. కానీ, ట్రంప్ మాత్రం తన చర్యలను సమర్థించుకోవడం గమనార్హం. భారత్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచడానికి యూఎస్ఎయిడ్ ద్వారా బైడెన్ ప్రభుత్వం రూ.182 కోట్లు ఇచ్చిందని ట్రంప్ పదేపదే ఆరోపించారు. ఇకపై అటువంటి నిధులను రద్దు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రపంచంలో అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో ఒకటైన భారత్ వద్ద బోల్డంత డబ్బుందని, ఆ దేశానికి తామెందుకు నిధులు ఇవ్వాలని ప్రశ్నించారు. దీంతో ఈ విషయంపై ఇరుదేశాల మధ్య భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. అయితే, భారత్లో ఓటింగ్ శాతం పెంచేందుకు యూఎస్ఎయిడ్ గతేడాది ఎలాంటి నిధులు ఇవ్వలేదని తాజాగా కేంద్ర ఆర్థిక శాఖ నివేదిక స్పష్టం చేసింది.

# వ్యవసాయ బడ్జెట్ కేటాయింపులో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

### ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాలరావు విమర్శ

**నరసరావుపేట, ఉదయం న్యూస్, మార్చి 01:**



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వ్యవసాయ బడ్జెట్ వ్యవసాయ రంగానికి ఏమాత్రం ఊతం ఇచ్చే విధంగా లేదని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాలరావు ప్రకటనలో విమర్శించారు. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ ఈ కాలంలో మిర్చి రైతులు గిట్టుబాటు ధర లేక తీవ్ర ఆవేదనకు గురవుతుంటే, వారికి భరోసా కల్పించే విధంగా ఎటువంటి చర్యలు తీసుకోలేదని, అదేవిధంగా ధరల స్థిరీకరణ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం క్వింటాల్ మిర్చి కనీసం 20వేలకు తగ్గకుండా కొనుగోలు చేసి రైతును ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వీటితో పాటు శనగ, కంది రైతులు కూడా సరైన ధర లేక దిగాలు పడ్డ పరిస్థితుల్లో వారికి ఏమాత్రం స్వాంతన కలిగించే విధంగా ఈ బడ్జెట్ లేకపోవటం రైతుల పట్ల, వ్యవసాయ రంగం పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని అన్నారు. అదేవిధంగా అన్నదాత సుఖీభవ ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే 20వేలు ఇస్తుందని చెప్పిన పాలకులు, నేడు కేంద్రంతో కలిపి 20వేలు చెల్లిస్తామనటం రైతులను దగా చే య ం ట వే ం న ని వి వ ం ర్శి ం చా రం. ప్రధానంగా పలనాడు జిల్లాలో 100 గ్రామాలకు తాగునీరు, లక్ష ఎకరాలకు సాగునీరు అందించే పల్నాడు వర ప్ర సా దా య ం ని గా వి ల వ బ డ ు త ు న్న వరికపుడిశల ప్రాజెక్టు శ ం క ు స్థా వ న ల కే పరిమితమవుతుంది తప్ప, బడ్జెట్లో నిధులకు మాత్రం నోచుకోవటం లేదని, దీన్నిబట్టి వెనకబడిన ప్రాంతాల పట్ల సాగునీటి ప్రాజెక్టుల పట్ల పాలకుల చిత్తశుద్ధిని తెలియజేస్తుందని విమర్శించారు. రైతును రాజును చేస్తామనేటటువంటి ఊక దంపుడు మాటలు మాని, చేతల్లో రైతులకు భరోసా కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. లేకుంటే రాబోయే కాలంలో రైతుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని గోపాలరావు ప్రభుత్వానికి హెచ్చరించారు.

## కృష్ణాపురం సందర్శించిన హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ బృందం




పాఠశాలలో పిల్లల హాజరు శాతాన్ని పెంచుదాం

**తల్లాడ, ఉదయం న్యూస్, మార్చి 01:**

హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ బృందం శనివారం ఖమ్మం జిల్లా తల్లాడ మండలం కృష్ణాపురం గ్రామానికి సందర్శించింది. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను బృందం సందర్శించి పిల్లల హాజరు శాతాన్ని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అతి తక్కువ మంది పిల్లలు ఉండటంతో హాజరు శాతం పెంచుటకు గ్రామ పెద్దల సహకారం తో గ్రామంలో ర్యాలీ చేద్దాము అని అన్నారు. ఆరోగ్య కేంద్రంలో చిన్న పిల్లలకు వేసే వ్యాక్సిన్ కేంద్రం పరిశీలించారు. పంచాయతీ ఆఫీస్ కి వెళ్లి సామాజిక వన మొక్కలను పరిశీలించినారు. ఈ కార్యక్రమం లో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్, ఫౌండర్ డాక్టర్ బొడ్డపాటి దాసు, ఖమ్మం జిల్లా ఇంచార్జి మంగతాయరు, జిల్లా కన్వీనర్ నరసింహారావు, జిల్లా కోఆర్డినేటర్ శీలం లక్ష్మీ, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# పురుష పోలీసులకు మేకప్ శిక్షణ..

### మార్షల్స్‌లో అవసరం కానీ ఇందులో ఎందుకబ్బా?



సాదారణంగా ఎక్కడైనా సరే పోలీసులకు మార్షల్ ఆర్ట్స్, గన్ ఫైరింగ్, రన్నింగ్, నేరస్థులను పట్టుకోవడానికి అవసరమైన అన్ని వాటిల్లో శిక్షను ఇస్తుంటారు. కానీ మనం ఇప్పుడు చూడబోయే పోలీసులు మాత్రం మేకప్‌లో శిక్షణ తీసుకుంటున్నారు. అలా అని వారు ఇతరులకు వేసేందుకు ఈ కోర్సు నేర్చుకోవడం లేదు. వాళ్లకు వాళ్లు మేకప్ వేసుకోవడానికే ఈ శిక్షణ తీసుకుంటున్నారు. అసలు అక్కడి సర్కారు ఈ నిర్ణయం ఎందుకు తీసుకుంది, పోలీసులకు మేకప్‌తో పనేంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం.

కానిస్టేబుళ్ల నుంచి పైఅధికారుల వరకు పోలీసు రంగంలో పని చేసే ప్రతీ ఒక్కరికి.. నిందితులను పట్టుకొని, వారికి శిక్ష పడేలా చేయడానికి కావాల్సిన ప్రతీ శిక్షణను ఇస్తుంటారు. గన్ ఫైరింగ్ దగ్గర నుంచి జాగిలాలను వాడడం, ఆధారాలు సేకరించడం, వాటిని కోర్టులో హాజరపరచడం వరకు అన్ని నేర్పుతుంటారు. కానీ మనం ఇప్పుడు చూడబోయే పోలీసులు మాత్రం మేకపోలీసులో శిక్షణ పొందుతున్నారు.

జపాన్‌లోని ఓ పోలీసు అకాడమీ తమ వద్ద శిక్షణ పొందుతున్న పురుష అధికారులకు.. ఎవరూ ఇవ్వని శిక్షణ ఇస్తోంది. ముఖ్యంగా బ్యూటీ కన్సల్టెంట్లను పిలిపించి మరీ మేకప్ కళలో శిక్షణ ఇప్పిస్తోంది. పుకుషిమాలోని పోలీసు అకాడమీలో 2025 జనవరి నెలలో మొత్తం 60 మంది పోలీసు అధికారులకు మేకప్ కోర్సు ప్రారంభించినట్లు.. అక్కడి స్థానిక మీడియా సంస్థలు తెలిపాయి. ఐబ్రోస్ చేసుకోవడం, పెన్సిల్ వాడడం, మాయిశ్చరైజింగ్ స్కిన్, ప్రైమర్లు పూసుకోవడం, అప్పుడప్పుడూ మాస్కులు, ఫేస్ ప్యాకులు వేసుకో వడం, హెయిర్ స్టైలింగ్ వంటి వాటన్నిటిని నేర్పిస్తున్నారు.

అయిదే ఇందుకోసం ప్రముఖ జపనీస్ కాస్మటిక్స్ బ్రాండ్ షిసోడో నుంచి ప్రొఫెషనల్ మేకప్ కన్సల్టెంట్లను పోలీసు అకాడమీకి రప్పిస్తున్నారు. వారి చేత కూడా అప్పడప్పుడూ అనేక మెళుకవలు నేర్పిస్తున్నారు. ఈ విషయం తెలుసున్న వారంతా షాక్ అవుతున్నారు. అసలు పోలీసు అధికారులకు అందులోనూ పురుష క్యాడెట్లకు మేకప్ ఎందుకని ప్రశ్నిస్తున్నారు. దీనికి స్పందించిన పోలీసు అకాడమీ.. దీని వెనుక ఓ కారణం ఉందని చెప్పింది. ముఖ్యంగా పోలీసులు అంటే సమాజంలోని వివిధ వర్గాలకు చెందిన వారందరితోనూ కలిసి పని చేయాల్సి ఉంటుందని వివరించింది.

ఎంతో మందిని కలిసే పోలీసులు శుభ్రంగా, అందంగా ఉంటే చూసేందుకు బాగుంటుందని.. అపరిశుభ్రంగా కనిపిస్తే వారితో మాట్లాడేందుకు కూడా కొందరు ఇష్టపడరని తెలిపింది. అయితే మహిళా పోలీసులకు ఎంతో కొంత మేకప్‌పై అవగాహన ఉంటుందని.. కానీ పురుషులు పెద్దగా ఆసక్తి చూపరని వివరించారు. అందుకే తాము పురుష పోలీసులకు మేకప్ శిక్షణ ఇప్పిస్తున్నట్లు వెల్లడించారు. మరి పోలీసుల అధికారులకు మేకప్ శిక్షణ మీకెలా అనిపిస్తుందో కామెంట్ల రూపంలో వెల్లడించేయండి.

## ఎయిడ్స్ వ్యాధిని దాచేసి పెళ్లి పీటలెక్కిన వరుడు..

ఓ వ్యక్తికి ఎయిడ్స్ సోకింది. 12 ఏళ్ల క్రితం అతడికి హెచ్ఐవీ పాజిటివ్ అని తేలింది. దీంతో అప్పటి నుంచి ట్రీట్‌మెంట్ తీసుకుంటున్నాడు. అయితే ఆ విషయాన్ని దాచిపెట్టి.. పెళ్లి చేసుకునేందుకు సిద్ధం అయ్యాడు. ఈ క్రమంలోనే ఓ అమ్మాయిని చూసుకుని పెళ్లి కుదుర్చుకున్నాడు. తీరా పెళ్లి ముహూర్తం రానే వచ్చింది. పీటలపై వధూవరులు కూర్చొని ఉండగా.. మరికొన్ని క్షణాల్లో తాళి కట్టే కార్యక్రమం జరగనుండగా.. ఊహించని షాక్ తగిలింది. ఇంతకీ ఏం జరిగింది. అసలు ఈ ఘటన ఎక్కడ జరిగిందో ఈ స్టోరీలో తెలుసుకుందాం.

హెచ్ఐవీ ఎయిడ్స్ అనేది ఒక భయంకరమైన వ్యాధి. గత కొన్ని దశాబ్దాలుగా ప్రపంచ దేశాలను వణికిస్తోంది. దీన్ని నివారించడానికి సైంటిస్ట్‌లు అనేక ప్రయత్నాలు చేస్తున్నా అవి పూర్తి స్థాయిలో సఫలం కావడం లేదు. అయితే ఈ హెచ్ఐవీ సోకిన వారికి చికిత్స మాత్రం అందుబాటులో ఉంది. ఇక ఎయిడ్స్ సోకిన వారు సరైన ట్రీట్‌మెంట్ తీసుకుంటే.. అది సోకినట్లు కూడా ఇతరులకు తెలియకుండా ఉంటుంది. ఇక హెచ్ఐవీ సోకిన వారి వివరాలను కూడా ప్రభుత్వం గోప్యంగా ఉంచుతుంది. అయితే అదే ఆసరాగా చేసుకున్న ఓ వ్యక్తి.. తనకు ఎయిడ్స్ సోకిందనే విషయం చెప్పకుండా పెళ్లి నిశ్చయం చేసుకున్నాడు.

హెచ్ఐవీ పాజిటివ్‌గా తేలి 12 ఏళ్లు పూర్తి అయిన తర్వాత.. ఓ వ్యక్తి పెళ్లి చేసుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నాడు. తీరా తాళికట్టే సమయంలో ఎంటర్ అయిన అధికారులు.. విషయం వధువు కుటుంబ సభ్యులకు చెప్పడంతో పెళ్లి పీటల మీదే పెటాకులు అయింది. గుంటూరు జిల్లా తాడేపల్లి పట్టణం పరిధిలోని క్రిస్టియన్‌పేటలోని ఓ చర్చిలో ఈ సంఘటన చోటు చేసుకుంది. అధికారులు చెప్పిన వివరాల ప్రకారం.. తాడేపల్లికి చెందిన ఓ 35 ఏళ్ల వ్యక్తికి 2013లో హెచ్ఐవీ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. అప్పటి నుంచి ఆ వ్యక్తి ఎయిడ్స్‌కు చికిత్స తీసుకుంటూ ఆరోగ్యంగా ఉంటున్నాడు. ఈ క్రమంలోనే తాను పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నాడు.

క్రిస్టియన్ పేటలోని ఓ చర్చిలో పెళ్లి జరుగుతుం డగా.. అధికారులకు సమాచారం అందింది. వెంటనే ఏపీ ఎన్జీఓ అధికారులు అక్కడికి చేరుకోవడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. హెచ్ఐవీ సోకిన వ్యక్తి పెళ్లి చేసుకుంటున్నాడని తెలిసిన హెచ్ఐవీ ప్రాజెక్ట్ జిల్లా మేనేజర్ శాంసన్.. సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకున్నారు. వరుడికి హెచ్ఐవీ ఉన్న విషయాన్ని వధువు తరఫున కుటుంబ సభ్యులు, బంధువులకు చెప్పడంతో వారు ఆ పెళ్లిని అర్ధాంతరంగా నిలిపివేశారు.

ఈ క్రమంలోనే చివరి నిమిషంలో పెళ్లి ఆగిపోవడంతో పెళ్లి కొడుకు బంధువులు, వధువు బంధువుల మధ్య గొడవ తలెత్తింది. వరుడికి హెచ్ఐవీ పాజిటివ్ ఉంటే ఎలా వివాహం జరిపిస్తామని పాస్టర్ చెప్పడంతో పెళ్లికొడుకు బంధువులు పెళ్లి కుమార్తె బంధువులపై దాడికి పాల్పడ్డారు. దీంతో చర్చి ప్రతినిధులు పోలీసులకు సమాచారం అందించగా.. సంఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు ఇరువర్గాలకు నచ్చజెప్పి అక్కడి నుంచి పంపించేశారు. ఏపీఎన్జీవోస్ అధికారులు ఈ విషయాన్ని బహిరంగం చేయాలని అనుకోవడం లేదని.. గొడవ చేయవద్దని చెప్పినప్పటికీ వరుడి తరఫు బంధువులు వినకుండా దాడి చేశారని హెచ్ఐవీ డిస్ట్రిక్ ప్రాజెక్ట్ మేనేజర్ తెలిపారు.

## శ్రీవారి దర్శన టోకెన్లు..

తిరుమల శ్రీవారిని దర్శించుకోవడం కోసం ప్రతిరోజూ వేలాదిమంది భక్తులు వస్తుంటారు. దేశ, విదేశాల నుంచి వచ్చే భక్తులతో కొండపై రద్దీ కనిపిస్తుంది.. అయితే స్వామివారిని దర్శించుకోవాలనే తొందరపాటులో కొందరు భక్తులు దర్శన టోకెన్ల విషయంలో పొరపాట్లు చేస్తున్నారు. శ్రీవారి దర్శనం, సేవ, లడ్డూలు, గదుల కోసం కొందరు దళారులు, మోసగాళ్లను నమ్మి నిండా మునుగుతున్నారు. ఇటీవల వరుసగా మోసాలు జరిగాయి.. దర్శన టోకెన్ల పేరుతో భక్తుల దగ్గర భారీగా డబ్బులు వసూలు చేసి బురిడీ కొట్టించారు. దీంతో భక్తుల్ని టీటీడీ అలర్ట్ చేసింది.. దర్శనం, ఆర్జిత సేవల టోకెన్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచిస్తోంది.

గతవారం భక్తుల్ని మోసగిస్తున్న రమణప్రసాద్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. తాను టీటీడీ ఉద్యోగి అని చెప్పుకుని దర్శన టోకెన్ల కోసం భక్తుల నుంచి భారీగా డబ్బులు వసూలు చేసి మోసం చేస్తున్నట్లు గుర్తించారు. రమణ ప్రసాద్‌పై తిరుమలలో ఏకంగా 12 కేసులు నమోదయ్యాయి.. కాకినాడ, విజయనగరంలో కూడా కేసులు ఉన్నాయి. ఇటీవల మరికొందరు భక్తుల్ని దళారులు, మోసగాళ్లు నిండా ముంచేశారు. కొందరు వీఐపీ బ్రేక్ దర్శనమని చెప్పి రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన టోకెన్లు ఇచ్చిన ఘటనలు కూడా ఉన్నాయి.

ఇటీవల టీటీడీ ఛైర్మన్ ఫోటోను వాట్సాప్ డీపీగా పెట్టుకుని ఓ వ్యక్తి భక్తుల్ని మోసం చేస్తున్నాడు. ఈ అంశంపై టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు స్పందించారు. ఈ కేటుగాడిపై పోలీసులు కేసు నమోదు చేశారు.. వాట్సాప్ గ్రూపుల ద్వారా భక్తుల్ని మోసం చేస్తున్నాడు. అలాగే చూడాటనికి టీటీడీ వెబ్‌సైట్‌లు ఉండేలా.. ఫేక్ వెబ్‌సైట్లతో భక్తుల మోసం చేస్తున్నారు. వీఐపీ బ్రేక్, ఆర్జిత సేవల టోకెన్ల పేరుతో డబ్బులు వసూలు చేసి ఫేక్ మెసేజ్‌లు పంపి మోసం చేశారు. కొద్దిరోజులుగా శ్రీవారి మెట్టు దగ్గర సరికొత్త దందా బయటపడింది. కొంతమంది ఆటో, ట్యాక్సీడ్రైవర్లు.. శ్రీవారి మెట్టుమార్గంలో ఉచితంగా ఇచ్చే దివ్యదర్శనం టోకెన్లు ఇప్పిస్తామని చెప్పి భక్తుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారు.

ఇలా వరుసగా జరుగుతున్న మోసాలపై టీటీడీ ఎప్పటికప్పుడు అలర్ట్ చేస్తూనే ఉంది. టీటీడీ అధికారి వెబ్‌సైట్ ద్వారానే భక్తులు టికెట్లు బుక్ చేసుకోవాలని సూచిస్తున్నారు. ఎవైనా అనుమానాలు ఉన్నా, సమాచారం కావాలన్నా తెలుసుకునేందుకు టీటీడీ అధికారిక వెబ్‌సైట్, టోల్ ఫ్రీ నంబర్లను సంప్రదించాలి అంటున్నారు. టీటీడీ మూడు నెలలు ముందుగానే ఆన్‌లైన్‌లో ఆర్జిత సేవలు, దర్శన టోకెన్లు, వసతి గదుల కోటాను విడుదల చేస్తోంది.. వాటిని బుక్ చేసుకోవాలని సూచించారు. భక్తులు తిరుపతిలో ఉన్న శ్రీనివాసం, భూదేవి కాంప్లెక్స్, విష్ణునివాసంలో ఉచిత సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు పొందవచ్చని తెలిపారు.

# మార్చి నెలలో విశేష ఉత్సవాలివే...



తిరుమల శ్రీవారి ఆలయంలో ప్రతి నెలా విశేష ఉత్సవాలు ఉంటాయి. మార్చి నెలకు సంబంధించిన విశేష ఉత్సవాల వివరాలను టీటీడీ వెల్లడించింది. మార్చి 13న శ్రీవారి తెప్పోత్సవం, 14న కుమారధారతీర్థ ముక్కోటిని నిర్వహిస్తారు. అలాగే 26న అన్నమాచార్య వర్ధంతి కార్యక్రమం.. మార్చి 30 ఉగాది సందర్భంగా ఆస్థానం నిర్వహిస్తారని టీటీడీ తెలిపింది. అంతేకాదు తిరుచానూరు పద్మావతి అమ్మవారు, అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో విశేష ఉత్సవాల వివరాలు కూడా వెల్లడించారు.

తిరుమల శ్రీవారి ఆలయంలో మార్చి నెలలో నిర్వహించే విశేష ఉత్సవాల వివరాలను టీటీడీ ఒక ప్రకటనలో తెలిపింది. ?మార్చి 7న తిరుక్కచ్చినంబి శాత్తుమొర. మార్చి ?9న తిరుశేఖరాళ్వార్ వర్ష తిరు నక్షత్రం, తిరుమల శ్రీవారి తెప్పోత్సవాలు ప్రారంభం. మార్చి ?10న మతత్రయ ఏకాదశి.. మార్చి ?13న తిరుమల శ్రీవారి తెప్పోత్సవాల సమాప్తి. మార్చి ?14న కుమారధారతీర్థ ముక్కోటి.. మార్చి ?25న సర్వ ఏకాదశి. మార్చి ?26న అన్నమాచార్య వర్ధంతి.. మార్చి ?28న మాస శివరాత్రి. మార్చి ?29న సర్వ అమావాస్య.. మార్చి 30న శ్రీ విశ్వావసునామ సంవత్సర ఉగాది, శ్రీవారి ఆలయంలో ఉగాది ఆస్థానం నిర్వహిస్తారు.

తిరుచానూరు ఆలయంలో విశేష ఉత్సవాలు

తిరుచానూరు శ్రీపద్మావతీ అమ్మవారి ఆలయంలో మార్చి నెలలో పలు విశేష ఉత్సవాలు జరుగనున్నాయి. వాటి వివరాలు ఇలా ఉన్నాయి. ?మార్చి 7, 14, 21, 28వ తేదీలలో శుక్రవారం సందర్భంగా సాయంత్రం 6 గంటలకు తిరుచ్చి ఉత్సవం నిర్వహించనున్నారు. ?మార్చి 24న ఉత్తరాషాఢ నక్షత్రం సందర్భంగా సాయంత్రం 6.45 గంటలకు ఆలయ మాడ వీధులలో గజ వాహనంపై అమ్మవారు విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు. మార్చి 30న ఉగాది సందర్భంగా సాయంత్రం 6 గంటలకు అమ్మవారికి పుష్ప పల్లకీపై ఆలయ మాడ వీధులలో విహరించి భక్తులను కటాక్షించనున్నారు.

శ్రీ సుందరరాజ స్వామి ఆలయంలో.. మార్చి 2న శ్రీ సుందరరాజ స్వామివారు సాయంత్రం 6 గంటలకు తిరుచ్చిపై ఊరేగి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. శ్రీ బాలకృష్ణ స్వామి ఆలయంలో మార్చి 6న శ్రీ కృష్ణ స్వామివారికి సాయంత్రం 6 గంటలకు తిరుచ్చి ఉత్సవం జరుగనుంది. శ్రీసూర్యనారాయణ స్వామి ఆలయంలో మార్చి 16న శ్రీ సూర్యనారాయణ స్వామివారికి సాయంత్రం 5 గంటలకు తిరుచ్చి ఉత్సవం నిర్వహించనున్నారు.

అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి మార్చి నెలలో పలు విశేష ఉత్సవాలు జరుగనున్నాయి. వాటి వివరాలు ఇలా ఉన్నాయి. మార్చి 4న మంగళ వారం ఉదయం 8 గంటలకు అష్టదళ పాదపద్మారాధన సేవ. మార్చి 7, 14, 21, 28వ తేదీలలో శుక్రవారం సందర్భంగా ఉదయం 7 గంటలకు వస్త్రలంకారణ సేవ, అభిషేకం. మార్చి 12న ఉదయం 8 గంటలకు అష్టోత్తరశత కలశాభిషేకం.మార్చి 25న శ్రవణా నక్షత్రం సందర్భంగా ఉదయం 10.30. గంటలకు కల్యాణోత్సవం నిర్వహించనున్నారు.

పురుషామృగ వాహనంపై శ్రీ సోమస్కందమూర్తి

తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం కామాక్షి సమేత శ్రీ సోమస్కందమూర్తి పురుషామృగ వాహనంపై అనుగ్రహించారు. భజనమండళ్ల కోలాటాలు, భజనలు, మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో వాహనసేవ కోలాహలంగా జరిగింది. విశేషంగా భక్తులు వాహన సేవకు విచ్చేసి కర్పూర హారతులు సమర్పించారు. కాగా అర్ధరాత్రి 12 నుండి ఉదయం 4 గంటల వరకు లింగోద్భవకాల అభిషేకం నిర్వహించారు. ఉదయం సుప్రభాతం అనంతరం అభిషేకం చేశారు. ఉదయం 8 గంటల నుండి భక్తులకు సర్వదర్శనం ప్రారంభమైంది. ఉదయం 11 గంటల నుండి స్నపన తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సోమస్కందమూర్తి, శ్రీ కామాక్షి అమ్మవారికి పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, గంధం, పన్నీరు, విభూదితో స్నపనం నిర్వహించారు.

## ప్రయాణికులకు గుడ్‌న్యూస్..



చర్లపల్లి నుంచి కాకినాడ, నర్సాపూర్‌కు స్పెషల్ ట్రైన్స్ ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త చెప్పింది. చర్లపల్లి నుంచి కాకినాడ , నర్సాపూర్ కు 20 ప్రత్యేక రైళ్లను నడిపించనున్నట్లు పేర్కొంది. ఫిబ్రవరి 28వ తేదీ నుంచి మార్చి నెల 30 వరకు ఈ స్పెషల్ ట్రైన్స్ రాకపోకలు సాగిస్తాయని తెలిపింది.

ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త చెప్పింది. చర్లపల్లి నుంచి కాకినాడ నర్సాపూర్‌కు 20 ప్రత్యేక రైళ్లను నడిపించ నున్నట్లు పేర్కొంది. ఫిబ్రవరి 28వ తేదీ నుంచి మార్చి నెల 30 వరకు ఈ స్పెషల్ ట్రైన్స్ రాకపోకలు సాగిస్తాయని తెలిపింది. చర్లపల్లి-కాకినాడ టౌన్ (07031) రైలు ఫిబ్రవరి 28, మార్చి 7, 13, 21, 28 తేదీల్లో రాత్రి 7.20 గంటలకు బయలుదేరి మరుసటిరోజు ఉదయం 4.30 గంటలకు గమ్యస్థానం చేరుకుంటుందని పేర్కొంది. ఇక తిరుగు ప్రయాణంలో కాకినాడ టౌన్ -చర్లపల్లి (07032) మార్చి 2, 9, 16, 23, 31 తేదీల్లో సాయంత్రం 6.55 గంటలకు బయలుదేరి.. మరుసటి రోజు ఉదయం 6.50 గంటలకు చర్లపల్లి స్టేషన్‌కు చేరుకుంటుందని చెప్పింది.

చర్లపల్లి- నర్సాపూర్ (07233) రైలు ఫిబ్రవరి 28, మార్చి 7, 13, 21, 28 తేదీల్లో రాత్రి 8.15 గంటలకు బయలుదేరి.. తెల్లవారి 5.50 గంటలకు గమ్యస్థానం చేరుకుంటుందని తెలిపింది. తిరిగి నర్సాపూర్-చర్లపల్లి (07234) రైలు మార్చి 2, 9, 16, 23, 31 తేదీల్లో రాత్రి 10 గంటలకు బయలుదేరి.. మరుసటి రోజున ఉదయం 6 గంటలకు గమ్యస్థానం చేరుకుంటుందని చెప్పింది. చర్లపల్లి-కాకినాడ-చర్లపల్లి రైలు నల్గొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట స్టేషన్లలో ఆగుతుందని పేర్కొంది. చర్లపల్లి-నర్సాపూర్-చర్లపల్లి రైలు నల్గొండ, మిర్యాలగూడ, నడికుడ, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, కైకలూరు, ఆకివీడు, భీమవరం టౌన్, విరవసరం, పాలకొల్లు స్టేషన్లలో ఆగుతుందని దక్షిణ మధ్య రైల్వే వివరించింది.

## పోసాని భార్యకు ధైర్యం చెప్పిన వైఎస్ జగన్..



ప్రముఖ సినీ నటుడు పోసాని కృష్ణమురళిని ఆంధ్రప్రదేశ్ పోలీసులు అరెస్ట్ చేయడాన్ని వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రముఖ సినీ నటుడు పోసాని కృష్ణమురళిని ఆంధ్రప్రదేశ్ పోలీసులు అరెస్ట్ చేయడాన్ని వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. హైదరాబాద్‌లో నిన్న రాత్రి అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులో పోలీసులు అరెస్టుచేశారు. ఈ అరెస్టుపై జగన్ స్పందించారు. పోసాని భార్య కుసుమలత ను గురువారం ఫోన్‌లో పరామర్శించి ధైర్యం చెప్పారు.

కూటమి ప్రభుత్వం అరాచకంగా వ్యవహరిస్తుందని, ప్రజలు, దేవుడు అంతా చూస్తున్నారని అన్నారు. పోసానికి అండగా ఉంటామని, పార్టీ తరుపున న్యాయ సహాయం అందిస్తామని వివరించారు. ఇప్పటికే సీనియర్ న్యాయవాదులకు బాధ్యతలు అప్పగించామని పేర్కొన్నారు. కష్టకాలంలో మీరు ధైర్యంగా ఉండాలని కోరారు. రాష్ట్రంలో నిరంకుశపాలన ఎక్కువ రోజులు కొనసాగదని జగన్ అన్నారు. వైసీపీ అధికారంలో ఉండగా కూటమి నాయకులు చంద్రబాబు, నారా లోకేష్, సినీ పరిశ్రమలో వర్గ విభేదాలు సృష్టించేలా ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ పోసానిపై జనసేన నేత జోగినేని మణి ఓబులవారిపల్లె పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశాడు. జనసేన కార్యకర్త ఫిర్యాదు మేరకు పోసాని కృష్ణ మురళిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు పోసానిని హైదరాబాద్‌లో అదుపులోకి తీసుకుని అన్నమయ్య జిల్లాకు తరలించి విచారణ చేపట్టారు.

## కొనసాగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్



ఆంధ్రప్రదేశ్‌లో రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు, ఒక ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి ప్రశాంతంగా పోలింగ్ కొనసాగుతోంది. ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి, తూర్పుగోదావరి పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి ఇవాళ పోలింగ్ నిర్వహిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు, ఒక ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి ప్రశాంతంగా పోలింగ్ కొనసాగుతోంది. ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి, తూర్పుగోదావరి పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి ఇవాళ పోలింగ్ నిర్వహిస్తున్నారు. సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ కొనసాగనుంది. కృష్ణా-గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి బరిలో 25 మంది అభ్యర్థులు ఉన్నారు. వారిలో రాజేంద్రప్రసాద్ (అధికార ఎన్డీఏ కూటమి), లక్ష్మణరావు (పీడీఎఫ్) మధ్య ప్రధాన పోటీ నడుస్తోంది. 800 లోపు ఓటర్లున్న పోలింగ్ కేంద్రాలకు 2 బ్యాలెట్ బాక్సులు, 800 కంటే ఎక్కువ మంది ఓటర్లున్న పోలింగ్ కేంద్రాలకు 3 బ్యాలెట్ బాక్సులు ఏర్పాటు చేశారు. 483 పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్, వీడియోగ్రఫీ ద్వారా పోలింట్ సరళిని పర్యవేక్షిస్తున్నారు. పోలింగ్ బందోబస్తు విధుల్లో 3,254 మంది పోలీసులు ఉన్నారు. కృష్ణా, గుంటూరు పట్టభద్రుల స్థానం పరిధిలో 3,47, 116 మంది ఓటర్లు తమ ఓటు హక్కును విని యోగించుకుంటున్నారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానం పరిధిలో 123 పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. పది మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. వారిలో ముగ్గురు అభ్యర్థుల మధ్య ప్రధాన పోటీ ఉంది. రఘువర్మ శ్రీనివాసులు విజయగౌరి ప్రధానంగా పోటీ పడుతున్నారు. మొత్తం 22,493 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. ఇక తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం పరిధిలోని 6 జిల్లాల్లో 456 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. బరిలో 35 మంది అభ్యర్థులు ఉండగా.. రాజశేఖరం (అధికార కూటమి), రాఘవులు (పీడీఎఫ్) మధ్య ప్రధాన పోటీ నెలకొంది. మొత్తం 3,14,984 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఎన్నికల విధుల్లో 545 మంది ప్రిసైడింగ్, 545 మంది సహాయ ప్రిసైడింగ్ సిబ్బంది ఉన్నారు. ఎన్నికల నిర్వహణకు మొత్తం 2,714 మంది సిబ్బందిని నియమించారు. ఎన్నికల సందర్భంగా 1,199 బ్యాలెట్ బాక్సులు ఏర్పాటు చేశారు.

# వెంకయ్య నాయుడి మనవడి పెళ్లిలో మంద కృష్ణకు అవమానం?



ఎంఆర్పీఎస్ నాయకుడిగా మంద కృష్ణ మాదిగ తన సామాజికవర్గానికి న్యాయపరంగా రావాల్సిన రిజర్వేషన్ల గురించి సుదీర్ఘ పోరాటం చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేసిన ఆయనకు.. రాజకీయాలకు అతీతంగా అందరు నాయకులతోనూ సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఇటీవల మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడి మనవడి రిసెప్షన్ వేడుకలోనూ ఆయన పాల్గొన్నారు. అయితే భోజనాల సమయంలో మంద కృష్ణకు అవమానం జరిగిం దంటూ సోషల్ మీడియాలో పోస్టులు వైరల్ అవుతున్నాయి.

మంద కృష్ణ మాదిగ.. తెలుగునాట పరిచయం అక్కర్లేని నాయకుడు ఆయన. ఎస్సీ వర్గీకరణ కోసం ఆయన అలుపెరగని పోరాటం చేశారు. ప్రధాని మోదీ సైతం ఆయన్ను హత్తుకొని ఓదార్చారటే ఆయన ఎంతటి పోరాటం చేశారో అర్థం చేసుకోవచ్చు. ఇటీవలే ఆయనకు పద్మశ్రీ పురస్కారం వరించింది. తెలుగునాట పార్టీలకు అతీతంగా నాయకులు ఆయన్ను గౌరవిస్తారు. అలాంటి మంద కృష్ణకు అవమానం అంటూ సోషల్ మీడియాలో ఓ వీడియో వైరల్ అవుతోంది. అదేంటో చూద్దాం..

“ఇది జరిగింది వెంకయ్య నాయుడు మనవడి పెళ్లిలో...అయినా మంద కృష్ణ కె లేని బాధ మనకు ఎందుకు.... అయినా కు ఇస్తరాకు ల తినడం ఇష్టం ఏమో” అనే క్యాప్షన్‌తో బత్తాయి ముచ్చట్లు అనే ఫేస్‌బుక్ ఖాతాలో ఫిబ్రవరి 27న ఓ పోస్టు కనిపించింది. 8 సెకన్ల నిడివి ఉన్న వీడియోను యూజర్ పోస్టు చేశారు.

‘దళిత నేత మంద కృష్ణ మాదిగ గారిని అవమానించిన లోకేష్’ అనే క్యాప్షన్‌తో దాదాపు ఇలాంటి వీడియోనే ఫణీంద్ర కుమార్ పిల్లారిసెట్టి అనే యూజర్ ఫిబ్రవరి 26న ఫేస్‌బుక్‌లో పోస్టు చేశారు. నారా లోకేశ్‌కు రాగి కంచాలలో.. దళితుడికి విస్తరాకులో భోజనం! అని ఈ వీడియోపై థంబ్‌నెయిల్ పెట్టారు.

‘దళిత నాయకుడు మంద కృష్ణ మాదిగ గారికి అవమానం’ అనే క్యాప్షన్‌తో ఫణీంద్ర కుమార్ పోస్టు చేసిన వీడియోనే రాజ్ కుమార్ అనే యూజర్ సైతం ఫిబ్రవరి 26న ఫేస్‌బుక్‌లో పోస్టు చేశారు.

వెంకయ్య నాయుడి మనవడి పెళ్లిలో మంద కృష్ణ మాదిగను అవమానించింది నిజమేనా? అని తెలుసుకోవడానికి సజగ్ టీమ్ దర్యాప్తు ప్రారంభించింది. వైరల్ అవుతోన్న వీడియోలోని కీ ఫ్రేమ్స్‌ను గూగుల్ ఇమేజ్ రివర్స్ సెర్చ్ చేయగా.. సోషల్ మీడియాలో దీనికి సంబంధించి మరిన్ని పోస్టులు కనిపించాయి. “మనోడు అయితే బంగారు పళ్ళెం లో.. ఎంగిలి మెతుకులకు వచ్చిన వారికి ఇస్తరాకులో... అన్నట్లు ఏంటండీ ఈ అవమానం.. దళితులకు తీరని అవమానం చేసే మీరు.. పైగా మళ్ళీ దళితులకు అన్యాయం చేశారనీ ప్రత్యర్థులపై విర్రవీగే విటుల మాటలు ఎందుకు?” అనే క్యాప్షన్‌తో భోజనాల ఫొటోలను వైఎస్సార్సీపీ ఐటీ వింగ్ అఫీషియల్ అనే ఎక్స్ ఖాతాలో ఫిబ్రవరి 26న పోస్టు చేశారు.

వియ్ వైఎస్సార్సీపీ 2029 అనే ఇన్‌స్టాగ్రామ్ పేజీలోనూ సంబంధిత పోస్టు కనిపించింది. ఇందులో చంద్రబాబు ఇలాకాలో మాదిగ నాయకుడి స్థానం అంటూ ఓవైపు లోకేశ్, వెంకయ్య భోజనాలు చేస్తున్న ఫొటో.. మరోవైపు మంద కృష్ణ భోజనం చేస్తున్న ఫొటోను పోస్టు చేశారు. కింద జగనన్న ఇలాకాలో మాదిగ నాయకుడి స్థానం అంటూ జగన్‌తో మాజీ ఎంపీ నందిగాం సురేశ్ దిగిన ఫొటోను పోస్టు చేశారు. వెంకయ్య నాయుడు మనవడు విష్ణు-సాత్విక వెడ్డింగ్ రిసెప్షన్‌ను ఫిబ్రవరి 16న నెల్లూరు జిల్లాలోని వెంకటాచలంలో సమీపంలో ఉన్న స్వర్ణభారతి ట్రస్టులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి నారా లోకేశ్ హాజరయ్యారు. ఇందుకు సంబంధించిన మీడియాలో వచ్చిన కథనాలను ఇక్కడ, ఇక్కడ చూడొచ్చు. వెంకయ్య మనవడి వెడ్డింగ్ రిసెప్షన్‌కు నారా లోకేశ్ హాజరైన వీడియోను ఫిబ్రవరి 17న తెలుగుదేశం పార్టీ అధికారిక ఫేస్ బుక్ పేజీలో పోస్టు చేశారు. అయితే ఇందులో భోజనాలకు సంబంధించిన ఫుటేజీ లభ్యం కాలేదు.


వైఎస్సార్సీపీ నేత, బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేశ్ ఫేస్ బుక్‌లో చేసిన పోస్టును సైతం సజగ్ గుర్తించింది. “ఒక పక్క లోకేష్ గారు , వెంకయ్య నాయుడు గారు వారికి సంబంధించిన వారికి రాగి ప్లేట్లులో బోజనం చేస్తుంటే ఒక పక్క దళిత సామాజికవర్గ నాయకుడికి మాత్రం ఏదో ఒక పక్కన కుర్చీ వేసి ఇస్త్రాకులు భోజనం పెట్టారు. ఇక్కడే పైన ఫోటోలలో అర్థం అవుతుంది దళితుల పైన వ్యత్యాసం చూయించేది ఎవరు దళితులని ప్రేమించి అక్కున చేర్చుకునేది ఎవరు అనేది. దళితులని ప్రేమించి గౌరవించే విషయంలో చంద్రబాబు కానీ లోకేష్ కానీ ఏ మాత్రం జగనన్నతో సరితూగరు” అనే క్యాప్షన్‌తో సురేశ్ ఓ ఫొటోను పోస్టు చేశారు.

మాజీ ఎంపీ షేర్ చేసిన ఫొటోను గమనిస్తే.. వెంకయ్య, లోకేశ్, దత్తాత్రేయ తదితరులు భోజనాలకు కూర్చొన్న పంక్తిలో మంద కృష్ణ కూర్చోలేదని అర్థమవుతోంది. అయితే ఆ రోజు మంద కృష్ణ మాదిగ తనతోపాటు వచ్చిన కార్యకర్తలు, నాయకులతో కలిసి భోజనం చేశారంటూ కోటి ప్రతిపాటి అనే యూజర్ మాజీ ఎంపీ సురేశ్ చేసిన పోస్టు కింద కామెంట్ చేశారు. కామెంట్‌లో భాగంగా ఓ ఫొటోను కూడా ఆయన పోస్టు చేశారు. వెంకయ్య నాయుడి మనవడి రిసెప్షన్లో మంద కృష్ణ మాదిగ పాల్గొన్న ఫొటోలను కోటి ప్రతిపాటి ఫేస్‌బుక్ పోస్టు చేయగా.. ఈ పోస్టును మంద కృష్ణ అనే ఫేస్‌బుక్ ఖాతా నుంచి రీపోస్టు చేశారు. జాతీయ నాయకుడు మంద కృష్ణమాదిగ ఫేస్ బుక్ ఖాతా నుంచి సైతం దాని కింద నందిగం సురేశ్ పోస్టు కింద కామెంట్ చేశారు. ఆ రోజు మంద కృష్ణ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలతో కలిస సహపంక్తి భోజనం చేశారని స్పష్టం చేశారు. దీన్ని బట్టి మంద కృష్ణ అవమానం జరిగిందని ఉద్దేశపూర్వకంగానే తప్పుడు ప్రచారం చేస్తున్నారని తేలింది.

# జీరో పాయింట్ వద్దకు రెస్క్యూ టీం, కొనసాగుతోన్న టెన్షన్

శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్‌లో రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరంగా సాగుతోంది. టన్నెల్‌లో చిక్కున్న 8 మందిని కాపాడేందుకు రెస్క్యూ బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ఇవాళ ఉదయం రెస్క్యూ టీం సభ్యులు టన్నెల్ జీరో పాయింట్ వద్దకు చేరుకున్నారు. అక్కడ భారీగా మట్టి, బురద పేరుకుపోవటంతో జియాలజీ నిపుణుల సూచనలతో టన్నెల్ డీ వాటరింగ్ ప్రక్రియ చేపట్టారు. టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న ఎనిమిది బాధితుల ఆచూకీ ఇంకా లభించలేదు. ప్రమాదం జరిగి ఐదు రోజులు గడుస్తున్నా.. వారి జాడ దొరకలేదు. లోపల చిక్కుకున్న కార్మికులు సజీవంగా ఉన్నారా ? లేదా ? అన్న విషయం ఉత్కంఠ రేపుతోంది. సంఘటనా స్థలం వద్ద సైన్యం, నేవీ, ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్, సింగరేణి, బీఆర్‌వో, ఎన్‌జీఆర్‌ఐ, జీఎస్‌ఐ, ఎల్‌అండ్‌టీ తదితర ప్రఖ్యాత సంస్థల బృందాలు సహాయ చర్యలు కొనసాగిస్తూనే ఉన్నాయి. 11 రెస్క్యూ టీమ్‌లు, 57 మంది రెస్క్యూ సభ్యులు నిరంతరం పనిచేస్తున్నారు.

తాజాగా సహాయచర్యల్లో కాస్త పురోగతి కనిపించినట్లు తెలిసింది. కాసేపటి క్రితం రెస్క్యూ బృందం సభ్యులు టన్నెల్ జీరో పాయింట్ వద్దకు




చేరుకున్నారు. అక్కడి నుంచి కేకలు వేస్తూ, గట్టిగా శబ్దాలు చేస్తూ లోపల చిక్కుకున్న కార్మికులను పిలిచినా.. ఎలాంటి స్పందన రాలేదని తెలిసింది. ఇందుకు సంబంధించిన విజువల్స్ బయటికొచ్చాయి. గల్లంతైన కార్మికుల ఆచూకీ కనిపెట్టేందుకు సొరంగం కూలిన ప్రదేశంలో పేరుకుపోయిన మట్టి, రాళ్లు, యంత్ర పరికారలను తొలగించే ప్రక్రియలో కార్మికులు నిమగ్నమయ్యారు. సొరంగం కూలిన సమయంలో అక్కడ పని చేస్తున్న వారు బయటకు వచ్చేందుకు పరుగెత్తి ఉంటారని తెలిసింది. ఈ క్రమంలో శిథిలాలు వారిపై పడి ఉంటాయన్న అనుమానంతో తొలగింపు చర్యలు చేపట్టారు.

కాగా, నిన్నటి రోజు ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్, ర్యాట్‌హోల్ మైనర్ బృందాలు టన్నెల్‌లోని బురదలో కూరుకుపోయిన టీబీఎం పరిసరాల వరకు చేరుకున్నారు. అనూహ్యంగా ఊరుతున్న నీటిని భారీ మోటార్లతో తోడేస్తున్నారు. లోకోట్రైన్ వ్యాగన్లతో ఆ బురదను బయటకు తీసుకొస్తున్నారు. టన్నెల్ లోపల, బయటి ప్రాంతాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. దీనివల్ల సహాయ చర్యలను ప్రత్యక్షంగా చూసేందుకు, పరిస్థితులను అంచనా వేసే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. అయితే అనూహ్యంగా ఊరుతోన్న బురదతో సహాయచర్యలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోంది. దీంతో కార్మికులు సజీవంగా తిరిగొస్తారన్న ఆశలు నానాటికీ సన్నగిల్లిపోతున్నాయి. అయినప్పటికీ రెస్క్యూ టీమ్‌లు మాత్రం సానుకూల దృక్పథంతో అవిశ్రాంతంగా ఆపరేషన్ కొనసాగిస్తున్నాయి. లోపల చిక్కుకున్నవారు ప్రాణాలతో బయట పడాలని అందరూ ప్రార్థిస్తున్నారు.

# రెండేళ్లుగా వేధిస్తున్న సమస్య.. ఒకే రోజులో పరిష్కారం..!

ఆ కాలనీ వాసలు రెండేళ్లుగా నిత్య నరకం అనుభవిస్తున్నారు. ఏదో మేలు చేద్దామంటూ మొదలుపెట్టిన పనులను అది చేయకపోగా.. అర్థాంతరంగా ఆపేయటంతో ఉన్న సమస్యలకు తోడు మరిన్ని సమస్యలు వచ్చి పడ్డాయి. దీంతో.. ఆ ఏరియా కార్పోరేటర్‌కు తమ సమస్య విన్నవించుకుందామంటే.. రెండేళ్లుగా ఫలితం లేకుండా పోయింది. దీంతో.. కార్పొరేటర్‌తో పని కావట్లేదని.. మరో నేత దగ్గరికి వెళ్తే.. రెండేళ్లుగా వేధిస్తున్న సమస్యను ఒకే రోజులో పరిష్కారం చేపించారు.

అధికారుల అలసత్వమో.. నేతల నిర్లక్ష్యమో.. కొన్ని సమస్యలు ఏళ్లకేళ్లే వేధిస్తుంటారు. ప్రజలు కూడా నేతలకు, అధికారులకు విన్నవించుకుని అలసిపోయి.. ఆ సమస్యను రోజువారి జీవనంలో ఓ భాగంగా అలవాటు చేసుకుని ముందుకు సాగిపోతుంటారు. కానీ.. ఎవరైనా ఒక నేత తలచుకుంటే.. ఏళు ్లగా పేరుకుపోయిన సమస్య కూడా ఒక్కరోజులో పరిష్కారమవుతుందన్నది చేసి చూపించారు.. కాంగ్రెస్ నాయకులు ఆదం సంతోష్ కుమార్. సికింద్రాబాద్ అడ్డగుట్ట డివిజన్‌లోని నందనార్‌నగర్ కాలనీలో రెండేళ్ల క్రితం.. డ్రైనేజీ, మంచినీటి పైప్‌లైన్‌ల కోసం రోడ్లను తవ్వి.. వాటిని అర్థంతరంగా నిలిపివేశారు.

రెండేళ్లుగా.. పనులు చేయాలని ఆ కాలనీవాసులు అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ ప్రసన్నలక్ష్మి ఇంటికి స్థానికులు చెప్పులు అరిగేలా తిరిగినా ఫలితం మాత్రం శూన్యం. తవ్వేసిన రోడ్డుతో కాలనీ వాసులు రోజూ నరకం అనుభవిస్తున్నారు. ఇందులో ఎప్పుడైనా వర్షం పడితే.. ఇక ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం కూడా లేదు. కార్పొరేటర్‌తో పని అవ్వదని నిర్ణయించుకున్న కాలనీ వాసులు.. కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ ఇంఛార్జి ఆదం సంతోష్ కుమార్‌కు తమ సమస్య గురించి విన్నవించుకోవాలని తలచారు. అనుకున్నట్టుగానే.. సంతోష్ కుమార్ ఇంటికి వెళ్లిన ఆ కాలనీవాసులు సమస్య గురించి.. తాము పడుతున్న ఇబ్బందుల గురించి తెలిపారు.

వెంటనే స్పందించిన సంతోష్ కుమార్.. అప్పటికప్పుడు జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారులకు ఫోన్ చేసి వెంటనే కాలనీలో డ్రైనేజీ, జలమండలి పైప్‌లైన్ పనులు వెంటనే పూర్తికావాలని ఆదేశించారు. దీంతో.. మహా శివరాత్రి పండుగ అని కూడా చూడకుంటా.. వెంటనే అధికారులు రంగంలోకి దిగి కాలనీలో అర్థంతరంగా ఆగిపోయిన పనులను కొత్త పైప్‌లైన్‌లను ఏర్పాటు చేసే ప్రక్రియలో నిమగ్నమయ్యారు. 48 గంటల్లో పాచ్ వర్క్ పూర్తవుతాయని.. తెలిపారు. విన్నవించుకున్న వెంటనే.. సమస్యకు ఓ పరిష్కరం చూపించిన సంతోష్ కుమార్‌పై కాలనీ వాసులు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.

# పిల్లలు పుట్టట్లేదని, జిమ్ ట్రైనర్‌తోనే..!

రాష్ట్రంలో సంచలనంగా మారిన యువ డాక్టర్ హత్య కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఫిబ్రవరి 20వ తేదీన జరిగిన డాక్టర్ సుమంత్ రెడ్డి హత్యాయత్నం కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో సుమంత్ రెడ్డిపై హత్యకు యత్నించింది.. ఆయన భార్య, ఆమె ప్రియుడేనని పోలీసులు తేల్చారు. అయితే.. పిల్లలు పుట్టట్లేదని, ఫిట్‌నెస్ పెంచుకోవాలని డాక్టర్ సూచిస్తే.. జిమ్‌కు వెళ్లి వ్యాయామం చేయకుండా ట్రైనర్‌పై వ్యామోహంతో మంచి జీవితాన్ని మర్డర్ అటెంప్ట్ వరకు తీసుకెళ్లింది.

భార్యాభర్తల బంధానికి రోజురోజుకు కాలం చెల్లిపోతోంది. పెళ్లి అనే బంధంతో ముడిపడి జీవితంగా ఒకరికి ఒకరిగా ఉంటామని చేతితో చెయ్యేసి ఇచ్చుకున్న మాటను తీసి గట్టున పెట్టేస్తున్నారు. పొరుగింటి పుల్లకూర రుచి.. అన్నట్టుగా ఇంట్లో అందమైన భార్యను, మంచి భర్తను పక్కన పెట్టుకుని భార్యాభర్తలు పక్కచూపులు చూస్తున్నారు. ఇద్దరి మధ్య ప్రేమ లేకపోతే అంతే అనుకుందామా.. ఇలాంటివి కేవలం పెద్దలు కుదుర్చిన వివాహాల్లోనే కాదు.. ప్రేమించి వరించిన జంటల్లోనూ జరుగుతుండటం గమనార్హం. తాజాగా అలాంటి ఘటనే చోటుచేసుకుంది వరంగల్‌లో. ప్రేమించి పెళ్లి చేసుకుని.. జిమ్ ట్రైనర్‌తో వ్యాయామ పాఠాలతో పాటు వ్యామోహ పాఠాలు కూడా నేర్చుకుని.. చివరికి భర్తనే హతమార్చాలని ప్రయత్నించింది ఓ భార్య.

ఫిబ్రవరి 20వ తేదీన రాత్రి వరంగల్‌లోని బట్టుపల్లి రోడ్ అమ్మవారిపేట క్రాస్ రోడ్ వద్ద సుమంత్ రెడ్డి అనే యువ డాక్టర్ మీద హత్య యత్నం జరగటం సర్వత్రా సంచలనంగా మారింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని విచారణ జరిపిన పోలీసులు.. కేసును ఛేదించారు. ఈ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. తన భార్యే, ప్రియుడితో కలిసి ఈ హత్యకు పథకం పన్నినట్టు పోలీసులు నిర్ధారించారు. వీరిద్దరికి ఓ హెడ్ కానిస్టేబుల్ కూడా సహకరించినట్టు తేల్చారు.

డాక్టర్ సుమంత్ రెడ్డి.. 2016 సంవత్సరంలో ఫ్లోరా మరియాను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. 2018 సంవత్సరంలో సుమంత్ రెడ్డి సంగారెడ్డి పీహెచ్‌సీలో కాంట్రాక్ట్ పద్ధతిన మెడికల్ ఆఫీసర్‌గా పనిచేశాడు. ఫ్లోరా సెయింట్ అంథోని స్కూల్‌లో టీచర్‌గా పని చేసింది. అయితే.. పిల్లలు కావడం లేదని ఫ్లోరా మరియా ఓ వైద్యురాలిని కలిసింది. పరీక్షించిన వైద్యురాలు.. థైరాయిడ్ సమస్య కారణంగా పిల్లలు పుట్టడంలేదని తెలిపింది. మందులతో పాటు.. ఫిట్నెస్ సెంటర్‌కి వెళ్లి వ్యాయామం చేయటం వల్ల ఈ థైరాయిడ్ సమస్యను తగ్గించుకోవచ్చని వైద్యురాలు సూచించింది.

వైద్యురాలి సలహా మేరకు.. సంగారెడ్డిలోని సిద్దుస్ అనే జిమ్‌కి వెళ్లింది ఫ్లోరా. కాగా.. జిమ్‌లో కోచ్‌గా పని చేస్తున్న సామ్యూల్ ఫిన్నీతో ఫ్లోరాకు పరిచయం ఏర్పడింది. జిమ్‌కు వెళ్లి వ్యాయమం చేసి థైరాయిడ్ సమస్యను తగ్గించుకొమ్మని డాక్టర్ చెప్తే.. ఈవిడగారు జిమ్‌కు వెళ్లి ట్రైనర్‌తో రొమాన్స్ చేస్తూ ఆయన వ్యామోహంలో పడిపోయింది. దీంతో ఇద్దరి మధ్య వివాహేతర సంబంధం నెలకొంది.

ఈ క్రమంలో.. డాక్టర్ సుమంత్ రెడ్డి ఖాజీపేటలో హాస్పిటల్ పెట్టుకున్నాడు. వరంగల్‌లోని వాసవి కాలనీకి నివాసాన్ని మార్చాడు. ఫ్లోరా కూడా రంగశాయిపేట సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కాలేజీలో జాబ్ చేసింది. కాలేజీ నుంచి ఇంటికి వచ్చాక సామ్యూల్‌తో ఫోన్లు, వీడియో కాల్స్ మాట్లాడుతుండేది. భర్త లేని సమయంలో సామ్యూల్‌ను ఇంటికి కూడా రప్పించుకునేది. వీళ్ల యవ్వారం ఓ రేంజ్‌లో జరుగుతుండగా.. ఈ విషయం డాక్టర్ సుమంత్ రెడ్డికి తెలిసింది. భార్యపై ప్రేమతోనే.. ఇది సరైన పద్ధతి కాదని, ఇద్దరినీ మందలించాడు డాక్టర్ సుమంత్ రెడ్డి.

కానీ.. తమ భర్త మీది ప్రేమను జిమ్ ట్రైనర్ మీదికి ఎన్నడో మళ్లించిన ఫ్లోరా.. సుమంత్ రెడ్డి నుంచి విడాకులు కోరింది. సుమంత్ రెడ్డి విడాకులకు నిరాకరించటంతో.. భర్తను ఎలాగైనా అడ్డు తొలిగించుకోవాలని నిర్ణయించుకుంది. ఈ నేపథ్యంలో.. ఎవ్వరికీ అనుమానం రాకుండా ఉండాలని స్వయంగా ఫ్లోరానే స్కెచ్ వేసింది. ఎవరికో కాదు.. తన ప్రియుడికే ప్లాన్ చెప్పి సుపారీ కూడా ఇచ్చింది. లక్ష రూపాయలు అడ్వాన్స్ ఇచ్చింది.

ఇంకేముందు.. సామ్యూల్ కూడా తనవంతుగా మారణాయుధాలు రెడీ చేసుకున్నాడు. వీళ్లకు తోడుగా సామ్యూల్ ఫ్రెండ్ సైబరాబాద్‌లో ఏఆర్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్న రాజు కూడా ప్లాన్‌లో భాగమయ్యాడు. అనుకున్నట్టుగా మర్డర్ సాఫీగా జరిగితే కానిస్టేబుల్‌కు ఇల్లు కట్టిస్తామని ఫ్లోరా మరియా డీల్ కుదుర్చుకుంది కూడా.

ఇక.. ఫిబ్రవరి 20 రోజున రాత్రి.. సుమంత్ రెడ్డి హాస్పిటల్ ముగించుకొని కార్‌లో ఇంటికి వెళ్తున్న సమయంలో సామ్యూల్, ఏఆర్ కానిస్టేబుల్ రాజు అతన్ని వెంబడించారు. బట్టుపల్లి శివారు చీకటి ప్రదేశంలోని ఒక బ్రిడ్జ్ వద్దకు చేరుకోగానే సుత్తితో కార్ వెనక ఇండికేటర్ పై కొట్టారు. ఆ శబ్దానికి అతడు కార్ కొద్దిగా ముందుకు వెళ్లి ఆపి.. కార్ దిగాడు. ఇండికేటర్ వద్దకు వచ్చి చూస్తుండగా నిందితులు అనుకున్న ప్రకారం.. సుత్తితో దాడి చేశారు. అయితే.. అనుకోని విధంగా.. సుత్తి దెబ్బ నుంచి డాక్టర్ త్రుటిలో తప్పించుకున్నాడు. దీంతో.. ఈ ఘటన వెలుగులోకి వచ్చింది.

# అడ్డా కూలీగా వచ్చి కోటీశ్వరుడిగా..

అడ్డా కూలీగా హైదరాబాద్ నగరంలో అడుగుపెట్టిన ఓ వ్యక్తి రూ. 100 కోట్ల మోసానికి పాల్పడ్డాడు. స్థానిక జనాలను నమ్మించి చిట్టీల వ్యాపారం చేసిన సదరు కేటుగాడు చివరకు దుకాణం బంద్ చేసి కుటుంబంతో సహా పరారయ్యాడు. దీంతో బాధితులు లబోదిబోమని నెత్తినోరూ కొట్టుకుంటున్నారు.

అక్షరం ముక్క రాదు. అడ్డా కూలీగా జీవనం ప్రారంభించాడు. అందరితో పరిచయాలు పెంచుకొని నమ్మకాన్ని కూడగట్టుకున్నాడు. చిట్టీల వ్యాపారంలోకి అడుగుపెట్టాడు. తక్కువ కాలంలోనే కోటీశ్వరుడయ్యాడు. కట్ చేస్తే రూ. 100 కోట్లతో పరారయ్యాడు. ఈ భారీ మోసం హైదరాబాద్ నగరంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. అనంతపురం జిల్లా యాడికి మండలం చందన లక్ష్మింపల్లి గ్రామానికి చెందిన పుల్లయ్య, భూలక్ష్మి దంపతులు. వీరు 18 ఏళ్ల క్రితం హైదరాబాద్ నగరానికి వలస వచ్చారు. బీకేగూడ రవీంద్రానగర్ కాలనీ సమీపాన సీ-టైపు కాలనీలో నివాసం ఉన్నాడు. చదువు లేకపోవడంతో పుల్లయ్య కొన్ని నెలలు పాటు నగరంలో అడ్డాకూలీగా పనిచేశాడు.

ఆ తర్వాత స్థానికులతో పరిచయాలు పెంచుకొని కూలి పని మానేశాడు. చిట్టీల వ్యాపారంలోకి అడుగుపెట్టి గత 15 సంవత్సరాలుగా చిట్టీల బిజినెస్ నిర్వహిస్తున్నాడు. రూ. లక్ష నుంచి ప్రారంభించి ప్రస్తుతం రూ.5 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు చిట్టీలను నిర్వహిస్తున్నాడు. హైదరాబాద్ వచ్చిన తొలినాళ్లలో గుడిసెల్లో నివాసమున్న పుల్లయ్య.. తక్కువ కాలంలోనే కోటీశ్వరుడిగా మారిపోయాడు. అదే ఏరియాలో విలాసవంతమైన ఇల్లు కట్టుకున్నాడు. చిట్టీలు పాడుకున్న కస్టమర్లకు డబ్బులు ఇవ్వకుండా అధిక వడ్డీ ఆశచూపేవాడు. ఆ డబ్బులు వారికి ఇవ్వకుండా తన వద్దే ఉంచుకునేవాడు. మళ్లీ అదే సభ్యులతో చిట్టీలు కట్టించుకునేవాడు. అవే కాకుండా కాలనీలో తెలిసిన వారి వద్ద అధిక వడ్డీ ఆశ చూపి రూ.కోట్లు అప్పు చేశాడు. సుమారు రెండు వేల మంది వరకు పైసా పైసా కూడబెట్టి పుల్లయ్య వద్ద చిట్టీలు వేశారు.

చిట్టీలు వేసిన వారికి ఈనెల 23 నుంచి 26వ తేదీలోపు డబ్బులు చెల్లిస్తామని నమ్మబలికాడు. రెండ్రోజుల ముందే ఈనెల 21నే కుటుంబ సభ్యులతో కలిసి ఎక్కడికో పరారయ్యాడు. సెల్‌ఫోన్లనుక కూడా స్విచ్‌ఆఫ్ చేశారు. బుధవారం (ఫిబ్రవరి 26) మధ్యాహ్నం వరకు దాదాపు 700 మందికి పైగా బాధితులు పుల్లయ్య నివాసం వద్దకు చేరుకున్నారు. ఒకరి గోడు మరొకరు చెప్పుకొని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు మహిళలలైతే బోరున ఏడ్చేశారు. బాధితుల చెప్పిన లెక్క ప్రకారం దాదాపు రూ.100 కోట్లకు పైగా డబ్బులు చెల్లించకుండా పుల్లయ్య ఉడాయించినట్లు తెలిసింది. ఇంకా చాలా మంది బాధితులు బయటకు రాలేదు. వారు కూడా బయటకు వస్తే ఈ మొత్తం మరింత పెరిగే ఛాన్స్ ఉంది. పుల్లయ్య ఇంట్లో డబ్బులు లెక్కపెట్టేందుకు 5 కౌంటింగ్ మెషీన్లు కూడా ఉన్నాయని బాధితులు వెల్లడించారు.

# బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్‌కు విరాళం..




హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్‌కు ఓ దాత భారీ విరాళం ప్రకటించారు. హాస్పిటల్ అభివృద్ధికి రూ. 10 కోట్లు విరాళంగా ప్రకటించారు. ఈ మేరకు హాస్పిటల్ ఛైర్మన్ బాలకృష్ణకు తొలి విడతగా రూ. 5 కోట్ల చెక్కును అందజేసారు. ఈ సందర్భంగా దాతలు డాక్టర్ రాఘవేంద్ర ప్రసాద్, కల్యాణి ప్రసాద్ దంపతులను బాలకృష్ణ ఘనంగా సన్మానించారు.

హైదరాబాద్ నగరంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ఎంతో మందికి ప్రాణదానం చేసిన సంగతి తెలిసిందే. క్యాన్సర్‌తో పోరాడుతున్న చాలా మందికి తిరిగి ఉపిరిపోసింది. అలాంటి ఆసుపత్రి అభివృద్ధికి ఓ దాత భారీగా విరాళాన్ని అందించారు. క్యాన్సర్‌పై పరిశోధనలకు పెద్దపీట వేసేందుకు దాంతో పాటుగా.. ఇండో అమెరికన్ క్యాన్సర్ రీసెర్చ్ ఫౌండేషన్‌ను విస్తరించటం, లేటెస్ట్ రీసెర్చ్ ఎక్యూప్‌మెంట్ సమకూర్చుకునేందుకు బీఐఏసీహెచ్ అండ్ ఆర్‌ఐ నిర్ణయించింది.

ఈ నేపథ్యంలో అమెరికాలో స్థిరపడిన తెలుగు వైద్యుడు రాఘవేంద్ర ప్రసాద్, కల్యాణి ప్రసాద్ దంపతులు కళ్లు చేదిరే మొత్తంలో విరాళం ప్రకటించారు. ఆసుపత్రి అభివృద్ధికి కోసం రూ.10 కోట్లు విరాళంగా ప్రకటించారు. బుధవారం (ఫిబ్రవరి 26) హాస్పిటల్‌లో వారు బీఐఏసీహెచ్ అండ్ ఆర్‌ఐ ఛైర్మన్, సినీ నటుడు, టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను కలిసి తొలి విడతలో రూ.5 కోట్ల విరాళానికి సంబంధించిన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాఘవేంద్ర ప్రసాద్, కల్యాణి ప్రసాద్ దంపతులను ఛైర్మన్ బాలకృష్ణ ఘనంగా సన్మానించారు. కొత్తగా నెలకొల్పనున్న కేంద్రానికి 'కల్యాణి ప్రసాద్ పరిశోధనా కేంద్రం'గా నామకరణం చేయనున్నట్లు బాలకృష్ణ వెల్లడించారు.

## ఎన్టీఆర్ ట్రస్ట్‌కు పవన్ భారీ విరాళం

ఇక రెండు తెలుగు రాష్ట్రాల్లో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎన్టీఆర్ ట్రస్ట్‌కు ఇటీవల ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భారీ విరాళం ప్రకటించిన సంగతి తెలిసిందే. 15 రోజుల క్రితం విజయవాడలో నిర్వహించిన భారీ మ్యూజికల్ నైట్‌కు పవన్ కల్యాణ్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఎన్టీఆర్ ట్రస్ట్‌కు రూ.50 లక్షల భారీ విరాళం ప్రకటించారు. ఈ ఈవెంట్‌కు తాను టికెట్ తీసుకోకుండా వచ్చానని.. అందుకే తన వంతుగా తలసేమియా బాధితుల సహాయార్థం ఎన్టీఆర్ ట్రస్ట్ కు రూ.50 లక్షల విరాళం ప్రకటిస్తున్నట్లు పవన్ వెల్లడించారు. తన దగ్గరికి కూడా చాలా మంది బాధితులు వస్తుంటారని.. అలాంటి వారికి సాయం చేయాలని తాను ముఖ్యమంత్రి చంద్రబాబు గారి కార్యాలయానికి లేఖ రాస్తే ఆయన స్పందించే తీరు అద్భుతంగా ఉంటుందన్నారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఉద్రిక్త వాతావరణం..



హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ప్రయాణికులు ఆందోళనకు దిగారు. ఉదయం ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లాల్సిన విమానం మధ్యాహ్నం అయినా రాకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున నినాదాలు చేయడంతో శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ఈ ఘటన మధ్యాహ్నం 5 గంటలకు చోటు చేసుకుంది.

శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ప్రయాణికులుకు ఆందోళనకు దిగారు. బుధవారం మధ్యాహ్నం పలువురు ప్రయాణికులు నిరసనలు వ్యక్తంచేశారు. ఎయిర్‌పోర్టు నుంచి ప్రయాగ్‌రాజ్ వెళ్ళాల్సిన స్పైస్‌జెట్ విమానం ఆలస్యం అవడమే ఇందుకు కారణం. విమానంలో సాంకేతిక లోపం తలెత్తటంతో.. విమానం కోసం ప్రయాణికులు దాదాపు మూడు గంటలకు పైగా ఎదురు చూశారు. అయినా విమానం బయలుదేరకపోవడంపై ఎయిర్‌పోర్టులో ప్రయాణికులు ఆందోళనకు దిగారు. ఎయిర్‌పోర్టు సిబ్బంది ఎలాంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవటంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కుంభమేళాకు బధవారమే చివరి రోజుని.. విమానం లేటుగా బయల్దేరితే ఎలా చేరుకుంటామని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కాగా, కుంభమేళాలో చివరి రోజు పుణ్య స్నానాలు చేయడానికి 189 మంది ప్రయాణికులు ఎక్స్‌ట్రా డబ్బులు చెల్లించి బుధవారం ఉదయం 10.05 గంటలకు ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లనున్న స్పైస్‌జెట్ ఎస్‌జీ-773 విమాన సర్వీస్‌లో టికెట్లను బుక్ చేసుకున్నారు. తీరా విమానాశ్రయానికి చేరుకుంటే.. విమానం సాంకేతిక సమస్యలతో సరైన సమయానికి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరలేదు. దీంతో వారు స్పైస్ జెట్ యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మధ్యాహ్నం 1.15 గంటలకు ప్రయాగ్‌రాజ్ విమానం టేకాఫ్ అయిందని ఎయిర్‌పోర్టు అధికారులు వెల్లడించారు.

కాగా.. ఇదే నెలలోనే ప్రయాగ్‌రాజ్ వెళ్లాల్సిన స్పైస్ జెట్ విమానం దాదాపు ఐదున్నర గంటల పాటు ఆలస్యంగా నడిచింది. ఈనెల 7న శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ప్రయాగ్‌రాజ్ వెళ్లాల్సిన ఫ్లైట్ ఆలస్యం కావటంతో ప్రయాణికులు తీవ్రస్థాయిలో ఆందోళన వ్యక్తం చేశారు. ఉదయం 10:30 గంటలకు బయలుదేరాల్సిన విమానం దాదాపు ఐదున్నర గంటల ఆలస్యంగా సాయంత్రం 4 గంటలకు బయల్దేరింది. ఐదు గంటల పాటు ప్రయాణికులు విమానాశ్రయంలోనే వేచి చూడాల్సిన పరిస్థితి. కనీసం సమాచారం ఇవ్వకుండా గంటల తరబడి వెయిట్ చేయించడంపై ప్రయాణికులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక మంగళవారం (ఫిబ్రవరి 25) టేకాఫ్ తీసుకునేందుకు రన్‌వే మీదకు వెళ్లిన ఇండియర్ ఎయిర్‌లైన్స్ విమానం ఇంజిన్ మొరాయించడంతో అక్కడే నిలిచిపోయింది. గుహవాటి వెళ్లాల్సిన విమానం రన్‌వే పైకి వచ్చి టేకాఫ్ అవుతున్న సమయంలో ఇంజిన్‌లో సాంకేతిక లోపం తలెత్తింది. అప్రమత్తమైన పైలెట్ వెంటనే ఏటీసీ అధికారులు సమాచారం ఇచ్చి రన్‌వేపై నిలిపై నిలిపేశాడు.

# నన్ను కూడా అరెస్ట్ చేస్తామని టీడీపీ నేతలు బెదిరించారు



గత ప్రభుత్వ హయంలో చంద్ర బాబు, పవన్ సహా ఇతర నేతలు వారి కుటుంబ సభ్యులపై అను చిత వ్యాఖ్యలు చేశారని అన్న మయ్య జిల్లాలో ఓ వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఆయన్ను అదుపులోకి తీసుకొని ఏపీకి తరలించారు. కాగా, ఈ అరెస్టు వ్యవహారం ఏపీలో రాజకీయ దుమారం రేపుతోంది. కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే పోసానిని అరెస్టు చేశారని వైసీపీ నేతలు అంటున్నారు. పోసాని అరెస్టును మాజీ సీఎం జగన్ సైతం ఖండించారు. అతడికి అండగా ఉంటామని అన్నారు.

ఈ క్రమంలో పోసాని అరెస్టుపై ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు, మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వరరావు కీలక కామెంట్స్ చేశారు. రాజకీయాల్లో అసభ్యంగా మాట్లాడుకోవటం కొత్తేమీ కాదని అన్నారు. పోసాని కృష్ణ మురళీ మెదటి వాడో చివరి వాడో కాదని చెప్పారు. ఓ టీవీ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన తనను కూడా అరెస్టు చేస్తామని టీడీపీ నేతలు బెదిరించినట్లు చెప్పారు. 'రాజకీయాల్లో చాలా ఘోరంగా మాట్లాడుకుంటారు. అలా మాట్లాడుకున్నవారందరిపై కేసులు పెట్టారా..? అంటే పెట్టకపోవచ్చు. అధికారంలో ఉన్నారు కాబట్టి కొందర్ని టార్గెట్ చేసి అటాక్ చేయవచ్చు. రాజకీయాల్లో కక్షలు, సాధింపులు కామన్. అధికారంలో ఉండగా.. కేసులు మాఫీ అవుతాయి. అధికారం పోతే కేసులు తారుమారవుతాయి.

తెలుగుదేశం కార్యకర్తల నుంచి నాయకులపై రోజు రోజుకూ ఒత్తడి పెరుగుతుంది. ఇంకా వారిని, వీరిని అరెస్టు చేయలేదనే అసహనం ఉంది. వ్యతిరేక వర్గాన్ని లోపల వేయకపోవటం వల్ల టీడీపీలో అసహనం పెరుగుతోంది. పోసాని, వల్లభనేనే కాదు తమని ప్రశ్నించే ఎవరిపైనైనా టీడీపీ నేతలు అసహనంతోనే ఉన్నారు. వాళ్లను ఎవరూ ప్రశ్నించకూడదు. మేం మోదీని తిడితే తిట్టాలి.. పొడిగితే పొగడాలి అనే ధోరణితో టీడీపీ వాళ్లున్నారు. నా లాంటి వాళ్లకు కూడా బెదిరింపులు తప్పట్లేదు. నాకు ఫోన్లు, మెసేజ్‌లు చేసి నిన్ను కూడా అరెస్ట్ చేస్తాం.. లోపల వేస్తాం.. పోలీస్ స్టేషన్లకు తిప్పుతాం అనే బెదిరింపులు వస్తుంటాయి. వారి అసహనం ఆ స్థాయిలో ఉంటుంది. నేనెప్పుడూ అసభ్యంగా మాట్లాడలేదు. చంద్రబాబు ఏం మాట్లాడితే అలాగే మాట్లాడాలనేది వారి ధోరణి.' అని ప్రొఫెసర్ నాగేశ్వర్ కీలక కామెంట్స్ చేశారు.

# ఎంపీ సీట్లు తగ్గిస్తే ఊరుకోం..

దేశంలో త్వరలో చేపట్టబోయే పార్లమెంట్ స్థానాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు సీట్లు తగ్గకుండా.. 1971 నిష్పత్తి ప్రకారమే పూర్వ విభజన చేస్తారని తాను భావిస్తున్నట్లు మాజీ ఎంపీ వినోద్ కుమార్ పేర్కొన్నారు. దేశంలో త్వరలో చేపట్టబోయే పార్లమెంట్ స్థానాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు సీట్లు తగ్గకుండా.. 1971 నిష్పత్తి ప్రకారమే పూర్వ విభజన చేస్తారని తాను భావిస్తున్నట్లు మాజీ ఎంపీ వినోద్ కుమార్ పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తన ఓటు హక్కు వినియోగించుకున్న వినోద్ కుమార్ విలేకరులతో మాట్లాడారు. దక్షిణ భారత రాష్ట్రాల్లో ఎంపీ స్థానాలు తగ్గే అవకాశం లేదని.. హోంమంత్రి అమిత్ షా అంటున్నారని.. దాన్ని అనుసరించి ఈ పద్ధతి పాటిస్తారని తాను భావిస్తున్నానని పేర్కొన్నారు. ఒకవేళ జనాభా లెక్కలను పరిగణలోకి తీసుకొని పార్లమెంట్ స్థానాలను డీలిమిటేషన్ చేస్తే దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు తగ్గితే ఊరుకునే ప్రసక్తే ఉండన్నారు. ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాల నుంచి దేశ ఆర్థిక వ్యవస్థలో అత్యధిక ఆదాయం వస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి దేశానికి రూ.100 ఇస్తే అందులో 42 శాతం మాత్రమే తిరిగి వస్తుందన్నారు. అదే ఉత్తరప్రదేశ్ బీహార్ రాష్ట్రాలకు మాత్రం రూ.100కి రూ.400, రూ.600 పంపిణీ జరుగుతుందన్నారు. ఈ లెక్కన ఎంపీ స్థానాలు తగ్గితే దక్షణాది రాష్ట్రాలు తిరగబడే అవకాశం ఉంటుందన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం


# గేరు మార్చిన ఐశ్వర్య రాజేష్..



ఐశ్వర్య రాజేష్ కీలకపాత్రలో నటించిన వెబ్ సిరీస్ సుడల్ 2 నేటి నుంచి స్ట్రీమింగ్ అవుతుంది. అమెజాన్ ప్రైమ్ వీడియోలో వస్తున్న ఈ సిరీస్‌పై మంచి అంచనాలు ఉన్నాయి. ఎందుకంటే ఈ సిరీస్ ఫస్ట్ పార్ట్ సూపర్ హిట్ అయింది. ఇక ప్రస్తుతం ఈ సిరీస్ ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది ఐశ్వర్య. అయితే తాజాగా ఐశ్వర్య రాజేష్ సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫొటోలు వైరల్ అవుతున్నాయి. ఈ ఏడాది సంక్రాంతికి రిలీజైన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో బ్లాక్ బస్టర్ తన ఖాతాలో వేసుకుంది ఐశ్వర్య రాజేష్. ఇందులో వెంకటేష్ భార్య భాగ్యం పాత్రలో ఐశ్వర్య యాక్టింగ్ ఇరగదీసింది. ముఖ్యంగా భర్త ఎక్కడ తన ఎక్స్ గర్ల్‌ఫ్రెండ్‌కి మళ్లీ దగ్గరైపోతాడోనని ఐశ్వర్య చూపించే కంగారు, భయం, టెన్షన్ అన్నీ స్క్రీన్ మీద నవ్వులు పూయించాయి. ఇక తన సహజ నటన, యాసతో కూడా ఐశ్వర్య ఫిదా చేసింది.

అయితే భాగ్యం పాత్రలో చాలా పద్ధతిగా చీరలో కనిపించింది ఐశ్వర్య. కానీ తాజాగా షేర్ చేసిన ఫొటోల్లో ఐశ్వర్య గ్లామర్ ట్రీట్ మాములుగా లేదు. సడెన్‌గా ఐశ్వర్య ఫొటో చూసి చాలా మంది అవాక్కవుతున్నారు. ఏంటి ఇది ఐశ్వర్యేనా అంటూ కామెంట్లు పెడుతున్నారు. నిజానికి తన కెరీర్‌లో చాలా వరకూ ట్రెడిషనల్ లుక్ ఉన్న పాత్రల్లోనే ఐశ్వర్య నటించింది. కానీ మోడ్రన్ లుక్‌లో గ్లామర్ ట్రీట్ ఇవ్వడానికి కూడా ఐశ్వర్య తగ్గేదేలే అని ఈ ఫొటోలు చెబుతున్నాయి.

కెరీర్ విషయానికొస్తే సంక్రాంతికి వస్తున్నాం హిట్‌తో తెలుగులో ఐశ్వర్యకి క్రేజీ ఆఫర్లు వస్తున్నాయి. మరోవైపు తమిళంలో మూడు, కన్నడలో ఓ ప్రాజెక్ట్ కూడా ఐశ్వర్య చేతిలో ఉంది. వీటితో పాటు కొన్ని వెబ్ సిరీస్ కూడా చేస్తుంది. ఐశ్వర్య రాజేష్ చెన్నైలో సెటిల్ అయిన తెలుగు కుటుంబంలో పుట్టింది. ఐశ్వర్య తండ్రి రాజేష్ తెలుగులో ఎన్నో చిత్రాల్లో నటించారు. ఇక ఒకప్పటి కమెడియన్ శ్రీలక్ష్మి.. ఐశ్వర్యకి మేనత్త అవుతారు. ఈ విషయం చాలా మందికి తెలీదు. అలానే తెలుగులో సంక్రాంతికి వస్తున్నాం చిత్రం కంటే ముందు మిస్ మ్యాచ్, వరల్డ్ ఫేమస్ లవర్, టక్ జగదీష్ లాంటి పలు సినిమాల్లో యాక్ట్ చేసింది. 'కౌసల్య కృష్ణమూర్తి' చిత్రంతో ఐశ్వర్య టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. కానీ తెలుగులో కంటే తమిళంలోనే ఐశ్వర్యకి సక్సెస్ దక్కింది. దీంతో అక్కడే ఎక్కువ చిత్రాలు చేసింది. కానీ ఇప్పుడు 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంతో టాలీవుడ్‌లో కూడా ఐశ్వర్య కెరీర్ ఊపందుకునే ఛాన్స్ ఉంది.

# సారీ చెప్పిన రష్మిక



ఇండియన్ సినిమాలో గత కొన్నాళ్లుగా రష్మిక డామినేషన్ కొనసాగుతోంది. ఆమె నటించే సినిమాలన్నీ బాక్సాఫీస్ వద్ద బిగ్గెస్ట్ హిట్స్ సాధిస్తున్నాయి. ఇప్పటికే 'యానిమల్' 'పుష్ప 2: ది రూల్' 'ఛావా' వంటి హ్యాట్రిక్ విజయాలు అందుకుంది. ఇటీవల కాలంలో వరుసగా మూడు భారీ బ్లాక్ బస్టర్స్ అందుకున్న హీరోయిన్ గా రష్మిక నిలిచింది. 'సికిందర్' 'కుబేర' సినిమాల షూటింగ్స్ కంప్లీట్ చేసిన నేషనల్ క్రష్.. తాజాగా ఇంస్టాగ్రామ్ పెట్టిన ఓ పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది.

నేషనల్ క్రష్ రష్మిక మందన్న బ్యాక్ టూ బ్యాక్ హిట్స్ తో దూసుకుపోతోంది. సినిమా సినిమాకీ తన క్రేజ్ తో పాటుగా, బ్రాండ్ వేల్యూని కూడా పెంచుకుంటూ వెళ్తోంది. ఓవైపు సినిమాల్లో మంచి రెమ్యునరేషన్ తీసుకుంటూనే, మరోవైపు బ్రాండ్ ఎండార్స్‌మెంట్స్ తో రెండు చేతులా సంపాదిస్తోంది. ప్రస్తుతం ఆమె చేతిలో పలు క్రేజీ ప్రాజెక్ట్స్ ఉన్నాయి. అయితే కాలి గాయం కారణంగా కొన్ని రోజులు రెస్ట్ మోడ్ లో ఉన్న ఈ బ్యూటీ.. సోషల్ మీడియా ద్వారా అభిమానులకు టచ్ లో ఉంటోంది. తాజాగా ఇంస్టాగ్రామ్ లో ఓ ఇంట్రెస్టింగ్ పోస్ట్ పెట్టింది.

రష్మిక మందన్న బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్న పాపులర్ కంపెనీలలో ఒనిట్సుకా టైగర్ ఒకటి. ఇండియాలో ఆ బ్రాండ్ ప్రోడక్ట్స్ ని ప్రమోట్ చేస్తూ ప్రతీ ఏడాది ఫోటో షూట్స్ చేస్తుంది. మిలాన్ లో జరిగే ఫ్యాషన్ షోలో ర్యాంప్ వాక్ చేస్తూ ఫోజులిస్తుంది. కానీ ఈసారి ఒనిట్సుకా టైగర్ ను బాలీవుడ్ బ్యూటీ వామికా గబ్బీ ప్రమోట్ చేస్తోంది. ఈ మేరకు రెండు రోజుల క్రితం ఇన్స్టాగ్రామ్ లో కొన్ని ఫోటోలను షేర్ చేసింది. మిలాన్ ఫ్యాషన్ వీక్ కోసం అంతా సిద్ధమైందని పోస్ట్ పెట్టింది. రష్మిక ఈ ఫోటోని తన ఇన్‌స్టా స్టోరీలో పోస్ట్ చేస్తూ.. ఒనిట్సుకా టైగర్ టీంకి క్షమాపణలు చెప్పింది.

"సారీ ఒనిట్సుకా.. ఈ సంవత్సరం చేయలేకపోయాను. అయితే ఈసారి తోటి ఛీర్ లీడర్, బ్యూటిఫుల్ వామికా గబ్బీ మీతో ఉంది. వామికా.. నువ్వు చాలా అందంగా ఉన్నావు. మీరు అద్భుతమైన ప్రదర్శన చేస్తారని ఆశిస్తున్నాను" అని రష్మిక తన స్టోరీలో రాసుకొచ్చింది. నిజానికి కాలి గాయం కారణంగా ఆమె కొన్ని రోజులుగా తీవ్రంగా ఇబ్బంది పడుతోంది. కుంటు కుంటూనే 'ఛావా' మూవీ ప్రమోషన్స్ కు హాజరైంది. ఇంకొన్ని రోజులు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించినట్లు తెలుస్తోంది. అందుకే ఒనిట్సుకా తరపున మిలాన్ ఫ్యాషన్ వీక్ లో పాల్గొనలేకపోయిందని ఫ్యాన్స్ అభిప్రాయ పడుతున్నారు.

సినిమాల విషయానికొస్తే.. 'యానిమల్' 'పుష్ప 2: ది రూల్' బ్లాక్ బస్టర్స్ తో ఫుల్ జోష్ లో ఉన్న రష్మిక మందన్నకు 'ఛావా' రూపంలో మరో సక్సెస్ వచ్చింది. ఛత్రపతి శంభాజీ జీవితం ఆధారంగా రూపొందిన ఈ హిస్టారికల్ యాక్షన్ డ్రామాలో విక్కీ కౌశల్ కు జోడీగా, యేసుబాయి పాత్రలో ఆమె నటించింది. ఇది బాక్సాఫీస్ దగ్గర భారీ వసూళ్లను రాబడుతోంది. వచ్చే వారం తెలుగులోనూ రిలీజ్ కానుంది. ఏఆర్ మురగదాస్ దర్శకత్వంలో సల్మాన్ ఖాన్ తో కలిసి నటించిన 'సికందర్' సినిమా ఈద్ స్పెషల్ గా రానుంది. ఇదే క్రమంలో శేఖర్ కమ్ములతో చేసిన 'కుబేర'.. ఆయుష్మాన్ ఖురానాతో నటించే 'థమా' చిత్రాలు ప్రేక్షకుల ముందుకు రానున్నాయి.

# తల్లి కాబోతోన్న కియారా ..



కియారా తాజాగా ఓ గుడ్ న్యూస్‌ను అభిమానులతో పంచుకుంది. తాము పండంటి బిడ్డకు జన్మను ఇవ్వబోతోన్నామని కియారా అద్వాణి, సిద్దార్థ్ మల్హోత్రాలు ప్రకటించారు. ఈ మేరకు కియారా, సిద్దార్థ్ మల్హోత్రాలు సోషల్ మీడియాలో వేసిన పోస్ట్ వైరల్ అవుతోంది. ఎంత క్యూట్‌గా ప్రకటించారో.. ఆ చిట్టి సాక్సులు ఎంత క్యూట్‌గా ఉన్నాయో అని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ఇక సమంత, రకుల్ వంటి సెలెబ్రిటీలు సైతం కియారా పోస్ట్ మీద స్పందిస్తున్నారు.

కియారా తాను తల్లిని కాబోతోన్నాను అని చెప్పకనే చెప్పింది. సిద్దార్థ్ మల్హోత్ర, కియారా అద్వానీలు తమకు పండంటి బిడ్డ పుట్టబోతోన్నారని చిట్టి సాక్సులను షేర్ చేశారు. ఇక ఇలా గుడ్ న్యూస్ చెప్పారో లేదో.. నెటిజన్లు, సెలెబ్రిటీలు వీరికి కంగ్రాట్స్ చెబుతున్నారు. సమంత, రకుల్, రియా కపూర్, ఇషాన్ కట్టర్, హ్యూమా ఖురేషి వంటి వారు కియారా, సిద్దార్థ్ పోస్టుల మీద స్పందిస్తున్నారు.

కియారా గేమ్ ఛేంజర్ ప్రమోషన్స్‌లో కూడా ఎక్కువగా పాల్గొనలేదు. కారణం ఇదే అయి ఉంటుందని ఇప్పుడు జనాలు అనుకుంటున్నారు. కియారా అద్వానీ గర్భం దాల్చడంతోనే ఎక్కువగా బయటకు రాలేకపోయిందని, అందుకే గేమ్ ఛేంజర్ ప్రమోషన్స్ కోసం హైదరాబాద్‌కు రాలేదన్నట్టుగా కనిపిస్తోంది. కియారా, సిద్దార్థ్‌లకు రెండేళ్ల క్రితం పెళ్లి అయిన సంగతి తెలిసిందే. 2023 ఫిబ్రవరి 7న వీరికి రాజస్థాన్‌లోని కోట ఘనంగా వివాహం జరిగింది. పెళ్లైన రెండేళ్లకు ఇలా గుడ్ న్యూస్ ప్రకటించడంతో వారి అభిమానులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. కియారా, సిద్దార్థ్ వేసిన పోస్ట్ అందరినీ ఆకట్టుకుంటోంది. గర్భం దాల్చినట్టుగా నేరుగా చెప్పకుండా.. ఓ బిడ్డ రాబోతోందంటూ చిట్టి సాక్సుల్ని షేర్ చేశారు. త్వరలోనే రాబోతోన్నారు అంటూ ప్రకటించడంతో కియారా, సిద్దార్థ్‌లకు అంతా కంగ్రాట్స్ చెబుతున్నారు.

కియారా అద్వానీ తెలుగులో స్టార్ హీరోల సరసన నటించిన సంగతి తెలిసిందే. మహేష్ బాబుతో భరత్ అనే నేను, రామ్ చరణ్‌తో వినయ విధేయ రామ అంటూ సందడి చేసింది. ఆ తరువాత మళ్లీ బాలీవుడ్ మీదే ఎక్కువగా ఫోకస్ పెట్టింది. ఇక అక్కడ లస్ట్ స్టోరీస్ అంటూ కియారాకు మంచి క్రేజ్ వచ్చింది. రీసెంట్‌గా రామ్ చరణ్ శంకర్ కాంబోలో వచ్చిన గేమ్ ఛేంజర్ మూవీలో కియారా సందడి చేసింది. కానీ మళ్లీ రామ్ చరణ్ కియారా కాంబోకి ఫ్లాప్ పడినట్టు అయింది. వీరిద్దరి ఫెయిల్యూర్ కాంబో అనే ముద్ర పడిందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.

# మొత్తం ఖాళీ చేసిందట..



ప్రగ్యా జైస్వాల్, బెల్లంకొండ శ్రీనివాస్ కలిసి జయ జానకీ నాయక చిత్రంలో నటించారు. కానీ అందులో రకుల్ ప్రీత్ మెయిన్ హీరోయిన్. ప్రగ్యా జైస్వాల్ అలా మధ్యలో మెరిసి వెళ్లిపోతుంది. ఇక మళ్లీ ఇప్పుడు టైసన్ నాయుడు అంటూ ఈ ఇద్దరూ ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నారు. తాజాగా సెట్స్‌లో ప్రగ్యా జైస్వాల్ హీరో లంచ్ బాక్స్ మొత్తం ఖాళీ చేసినట్టుగా కనిపిస్తోంది. బెల్లంకొండ శ్రీను తెచ్చుకున్న బాక్సుని ప్రగ్యా లాగేసుకున్నట్టుగా కనిపిస్తోంది. హీరో హీరోయిన్లు సెట్స్ మీద ఎంత సరదాగా ఉంటారో అందరికీ తెలిసిందే. ఇక ప్రభాస్ అయితే తన టీం మొత్తానికి ఫుడ్‌ను తెప్పిస్తుంటాడు. అందరితో కలిసి భోజనాలు చేస్తుంటాడు. రోజూ విందు భోజనాల్లానే ప్రభాస్ సెట్స్ మీద అన్నీ ఐటంలను తెప్పిస్తుంటాడు. ఇక తాజాగా బెల్లంకొండ శ్రీనివాస్ తెచ్చుకున్న లంచ్ బాక్స్‌ని ప్రగ్యా జైస్వాల్ ఖతం చేసినట్టుగా ఉంది. ఈ మేరకు తాజాగా ప్రగ్యా జైస్వాల్ ఇన్ స్టా స్టోరీలో ఓ పోస్ట్ పెట్టింది.ప్రస్తుతం బెల్లంకొండ శ్రీను, ప్రగ్యా జైస్వాల్ కలిసి టైసన్ నాయుడు అనే చిత్రంలో నటిస్తున్నారు. ఛత్రపతి హిందీ రీమేక్ తరువాత బెల్లంకొండ శ్రీను చాలా నెమ్మదిగా సినిమాలు చేస్తూ వస్తున్నాడు. తన వద్దకు వచ్చిన అన్ని స్క్రిప్ట్‌లను కాకుండా తనకు నచ్చిన కథల్ని మాత్రమే ఎంచుకుంటూ ఉన్నట్టుగా కనిపిస్తోంది. టైగర్ నాగేశ్వరరావు స్క్రిప్ట్‌ని కూడా బెల్లంకొండ బాబు ఇలానే ఎంచుకున్నాడు. కానీ చివరకు ఆ ప్రాజెక్ట్‌ని రవితేజ చేశాడు. ఇక ఇప్పుడు బెల్లంకొండ శ్రీనివాస్ వరుస ప్రాజెక్టులతో ఆడియెన్స్ ముందుకు వచ్చేందుకు రెడీ అవుతున్నాడు. భైరవం అంటూ త్వరలోనే ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నాడు. ఇక టైసన్ నాయుడు సెట్స్ మీద ఉందన్న సంగతి తెలిసిందే. ఈ సెట్‌లోనే ప్రగ్యా జైస్వాల్, బెల్లంకొండ శ్రీను అల్లరి చేస్తున్నారు. ఇక బెల్లంకొండ హీరో తెచ్చుకున్న లంచ్ బాక్సుని ప్రగ్యా జైస్వాల్ ఖాళీ చేసినట్టుగా ఉంది. బెల్లంకొండ శ్రీను తెచ్చుకున్న ఆఫ్ఘన్ చికెన్, క్యారెట్ రోటీని ప్రగ్యా తినేసిందట. యమ్మీగా ఉందని చెప్పింది. ఫుడ్‌ను షేర్ చేసినందుకు చాలా థాంక్స్.. మొత్తం బాక్సుని ఖాళీ చేశా అని ప్రగ్యా చెప్పుకొచ్చింది. ప్రగ్యా ప్రస్తుతం బాలయ్య సినిమాలతో వరుసగా హిట్లు కొడుతోంది. అఖండ, డాకు మహారాజ్ అంటూ ప్రగ్యాకు మంచి హిట్లు పడ్డాయి. ఇక ఇప్పుడు అఖండ 2లోనూ ప్రగ్యా కనిపించేలా ఉంది. ఇక బాలయ్య సినిమా అంటే ప్రగ్యా జైస్వాల్ తప్పనిసరి అన్నట్టుగా మారిపోయింది.

# హెవీ వర్కౌట్లతో బిజీగా సమంత



సమంత ప్రస్తుతం హెవీ వర్కౌట్లతో బిజీగా ఉంటోంది. మయోసైటిస్ నుంచి సమంత పూర్తిగా కోలుకున్నట్టుగా కనిపిస్తోంది. మయోసైటిస్ కారణంగా అసలు బెడ్డు మీద నుంచి కూడా లేవలేని స్థితిలోకి సమంత వెళ్లింది. ఇక ఇప్పుడు సమంత హెవీ వర్కౌట్లతో అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. చూస్తుంటే ఫిజికల్‌గా, మెంటల్‌గా సమంత చాలా స్ట్రాంగ్ అయినట్టుగా తెలుస్తోంది.

సమంత ప్రస్తుతం సినిమాలతో బిజీగా ఏమీ ఉండటం లేదు. ఒకప్పటిలా ప్రాజెక్టుల్ని అంగీకరించడం లేదు. వరుసగా చిత్రాలను కూడా చేయడం లేదు. ప్రస్తుతం తన కోసమే తన టైం అంతా కేటాయించుకుంటోంది. తన హెల్త్ పట్ల మరింత కేరింగ్‌గా సమంత ఉంటోంది. మయోసైటిస్ నుంచి ఇప్పుడు సమంత పూర్తిగా కోలుకున్నట్టు కనిపిస్తోంది. అయితే సమంత ఇప్పుడు జిమ్‌లో చేస్తున్న వర్కౌట్లు చూసి అంతా నోరెళ్లబెట్టేస్తున్నారు. 110 కేజీల బరువుని ఎత్తేస్తూ అందరినీ మోటివేట్ చేస్తోంది.

సమంత కరోనా టైంలో ఎంత కష్టపడిందో అందరికీ తెలిసిందే. కరోనా వల్ల సినిమాలు లేక, ఇండస్ట్రీలో పని దొరక్క చాలా మంది అవస్థలు పడ్డారు. అలాంటి టైంలోనే సమంత మరింతగా కుంగిపోయింది. మయోసైటిస్ వల్ల అసలు సమంత బయటకు వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. చాల రోజులు సోషల్ మీడియాకు సమంత దూరమైంది. ట్రీట్మెంట్ కోసం సమంత రకరకాల పద్దతుల్ని పాటించింది.

రకరకాల ప్రదేశాలకు వెళ్లి, నాటు వైద్యం, ప్రకృతి వైద్యం, ఆయుర్వేదం ఇలా అన్ని రకాలుగా ట్రై చేసింది. ప్రస్తుతానికి సమంత పూర్తి ఆరోగ్యంగానే ఉందని తెలుస్తోంది. ఒకప్పుడు సమంత జిమ్‌లో వంద కేజీల బరువు ఎత్తి ఛాలెంజ్‌లు విసిరేది. నాగ చైతన్య, అమల, నాగార్జున, సమంత ఇలా అందరూ కలిసి జిమ్‌లోనే సందడి చేసిన క్షణాల గురించి తెలిసిందే. ఒకప్పుడు ఫిట్‌నెస్ ఛాలెంజ్‌లో సమంత అంతలా కనిపించేది. మయోసైటిస్ తరువాత సమంత మళ్లీ మొదటి నుంచి ప్రారంభించింది. చిన్న చిన్నగా బరువులు ఎత్తుతూ సమంత మళ్లీ మునుపటిలా బీస్ట్ మోడ్‌లోకి మారే ప్రయత్నం చేసింది. ఈ క్రమంలో సమంత ఇప్పుడు 110 కేజీల బరువు ఎత్తేసింది. చేస్తే ఇలా గట్టిగా కష్టపడాలి.. శ్రమించాలి.. లేదంటే ఇంట్లోనే పడుకోవాలి అంటూ సమంత మోటివేట్ చేసింది. ప్రస్తుతం సమంత తన ఇన్ స్టా స్టోరీలో పెట్టిన వర్కౌట్ వీడియో అందరినీ ఆకట్టుకుంటోంది. ఇక సమంత సినిమా అప్డేట్లు ఎప్పుడు వస్తాయో చూడాలి.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,